www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

గురువారం, 30.05.2024, హైదరాబాద్ | సంపుటి: 2, సంచిక: 229

## అధికార చిహ్నం ఇదేనా?




- మూడు లోగోలు సోషల్ మీడియాలో వైరల్
- అమరవీరుల స్థూపం మిస్
- మూడు సింహాల రాజముద్ర
- చార్మినార్ లేకుండా హుస్సేన్ సాగర్
- కాకతీయ కళాతోరణం మిస్
- సీఎం నివాసంలో ఎడతెగని చర్చలు

మిగతా 2లో

# 1200 మంది ఫోన్లు ట్యాప్

- లోకల్ టెక్నాలజీయే వాడాం
- మొత్తం ఆధారాలు 45 నిమిషాల్లో ధ్వంసం చేశాం
- సీసీ కెమెరాలు ఆఫ్ చేసి ధ్వంసం చేశాం
- ప్రణీత్ రావు వాంగ్మూలంలో వెల్లడి



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రోజుకో కొత్త అంశం బయటకు వస్తోంది. పోలీసుల విచారణలో కొత్త అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కోసం విదేశాల నుంచి పరికరాలు కొనుగోలు చేశారని గతంలో వార్తలు వచ్చాయి. కొన్ని పరికరాలను విదేశాల నుంచి కొనుగోలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. తాజాగా ప్రణీత్‌రావు అండ్ కో ఫోన్ ట్యాపింగ్ కోసం హైదరాబాద్ టెక్నాలజీనే వాడినట్లు విచారణలో తేలింది. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇచ్చిన పరికరాలతోనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు తెలుస్తోంది. మొత్తం 1200మంది ఫోన్లు ట్యాప్ చేయగా.. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన ఆధారాలను కేవలం 45 నిమిషాల్లోనే చెరిపేశామని.. సీసీ కెమెరాలు ఆఫ్ చేసి మరీ ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు ధ్వంసం చేసినట్లు పోలీసుల విచారణలో ప్రణీత్‌రావు వెల్లడించినట్లు తెలుస్తోంది.

### ఆ సమయంలోనే అంతా..

డిసెంబర్ 4వ తేదీ రాత్రి 7.30 గంటల నుంచి 8.15 గంటల వరకు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన ఆధారాలను చెరిపేశామని ప్రణీత్‌రావు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ కు చెందిన శ్రీనివాస్, అనంత్ ను ఎస్ఐబి ఆఫీస్ కు పిలిచి.. వారు ఇచ్చిన సర్వర్లు, హార్డ్ డిస్కులు వారికి ఇచ్చినట్లు ప్రణీత్‌రావు పోలీసులకు తెలిపారు. కంప్యూటర్ కి ఉన్న 50 హార్డ్ డిస్క్ లను తొలగించి కొత్త వాటినీ రీప్లేస్ చేశామని ప్రణీత్ రావు పేర్కొన్నారు. ఆర్ఎస్ఐ అనిల్ కుమార్ సిసి కెమెరాలను ఆఫ్ చేశారని, తమ ఆదేశాలు పాటించేందుకు అనిల్ కుమార్ మొదటి నిరాకరించగా.. చివరికి అతడిని భయపెట్టి సీసీ కెమెరాలు ఆఫ్ చేయించినట్లు ప్రణీత్‌రావు పోలీసుల వద్ద చెప్పారు. మొత్తానికి ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో కొత్త అంశం బయటకు వస్తోంది.

### ప్రభాకర్ రావు సాయంతో ట్యాపింగ్ చేశాం..

ఆర్థిక ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేస్తున్న వాళ్ళ డబ్బులు ఎప్పటికప్పుడు పట్టుకున్నామన్నారు. పట్టుకున్న డబ్బు మొత్తాన్ని కూడా ఎవరికీ అనుమానం రాకుండా హవాలా నగదు అంటూ రికార్డుల్లో చూపించామని ప్రణీత్ రావు తెలిపారు. ఫోన్ టాపింగ్‌ల కోసం కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ ల్యాబ్ సహాయం తీసుకున్నామన్నారు. ఈ ల్యాబ్‌కు సంబంధించిన శ్రీనివాస్, అనంతలో సహాయంతో ట్యాపింగ్‌ని విస్తృతం చేశామన్నారు. ప్రభాకర్ రావు సహాయంతో 17 సిస్టంల ద్వారా ట్యాపింగ్‌కు పాల్పడినట్టు వెల్లడించారు. రెండు లాగర్ రూమ్ లో 56 మంది సిబ్బందిని ఏర్పాటు చేసి ట్యాపింగ్ చేశామన్నారు. ఎన్నికలు ముగిసిన మరుసటి రోజు నుంచి ట్యాపింగ్‌ని ఆఫ్ చేశామని ప్రణీత్ రావు తెలిపారు.

### బీఆర్ఎస్ హయాంలోనే మాయ చేసిన మిల్లర్లు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ట్యాపింగ్ మొత్తాన్ని ఆపివేయాలని ప్రభాకర్ రావు చెప్పారని ప్రణీత్ రావు వెల్లడించారు. ప్రభాకర్ రావు రాజీనామా చేసి వెళ్ళిపోతూ

మిగతా 2లో

# ముందుచూపులేని ముఖ్యమంత్రి

## తెలంగాణలో ప్రభుత్వం ఉన్నట్టా? లేనట్టా?

- విత్తనాల కోసం రైతులు పడిగాపులు కాస్తుంటే పట్టదా?
- ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో లెక్క అవసరం లేదా?
- రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలోని రైతులకు విత్తనాల పంపిణీ చేస్తున్న తీరు పట్ల మాజీ మంత్రి, భారతీయ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తనాలు తీసుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు ట్వీట్ చేశారు. విత్తనాల పంపిణీకి సంబంధించి ఇబ్బందులను చెబుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేస్తూ ట్వీట్ చేసిన కేటీఆర్.. ప్రభుత్వ తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. విత్తనాల కోసం రైతులకు వెతలు తప్పడం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విత్తనాల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాల్సిన వ్యవసాయ శాఖ మంత్రి ఎక్కడ ఉన్నారన్న కేటీఆర్.. ముందు చూపు లేని ముఖ్యమంత్రి జాడేదని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో తిరగడం తప్ప.. ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో లెక్క లేదా..? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం అమ్ముకుందామంటే



కొనేవాడు లేక రైతులు ఇబ్బందులు పడ్డారని, విత్తనాలు కొందామంటే ప్రస్తుతం అమ్మేవాడు లేక రైతులు అవస్థలు పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన పూర్తిగా పడకేసిందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలని కేటీఆర్ ప్రశ్నించారు. సాగునీరు ఇవ్వడం చేతకాక పంటలను ఎండగట్టారని, ఇప్పుడు విత్తనాలు అందించే విజన్ కూడా లేదా అని దుయ్యబట్టారు. గడిచిన 10 ఏళ్లలో రైతులకు 10 నిమిషాల్లో విత్తనాలు అందించామని, ప్రస్తుతం 10 గంటలపాటు పడిగాపులు పడిన అందించలేరా అంటూ కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. రంగారెడ్డి నుంచి కామారెడ్డి దాకా రైతులకు విత్తనాలు కష్టాలు తప్పడం లేదని, ఇంకెన్నాళ్లపాటు ఈ కన్నీళ్లు అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దేశంలోని ప్రజల కడుపు నింపే స్థాయికి ఎదిగిన తెలంగాణ.. ప్రస్తుతం అన్నదాతకే తిండి తిప్పలు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరిపడా విత్తనాలు స్టాక్ తెప్పించాలని, బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా కళ్లెం వేయాలని కేటీఆర్ ప్రభుత్వానికి సూచించారు. అన్నదాతలను అరిగోస పెట్టకుండా చూడాలని కోరిన కేటీఆర్.. లేకపోతే రైతుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చవి చూడక తప్పదని హెచ్చరించారు.



## ఆరు గ్యారెంటీల అమలు లేదు

- కానీ కొత్తగా ఐదు లిక్కర్లను పరిచయం చేశారు
- ఈ బ్రాండ్లతో కొత్త వ్యాధులు
- మధ్యప్రదేశ్ లో వ్యతిరేకించారు
- బీజేపీ అధికార ప్రతినిధులు

మిగతా 2లో

## యూపీలో 70 సీట్లు మావే..

- దేశంలో మోడీ అనుకూల పవనాలు
- ఉత్తర్ ప్రదేశ్‌లో శాంతిభద్రతలు బాగున్నాయి
- బీజేపీకి 310 సీట్లు పక్కా
- కేంద్రహోంమంత్రి అమిత్ షా

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో 70 లోక్‌సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. 2014 నాటి ఎన్నికల రికార్డును తమ పార్టీ బద్దలు కొడతుందని తెలిపారు. ఈ సారి ప్రధాని మోదీని అనుకూల పవనాలు చాలా బలంగా వీస్తున్నాయన్నారు. బుధవారం ఉత్తర ప్రదేశ్‌లో మీడియాకు ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడారు. యూపీలో శాంతి భద్రతలు చాలా బాగున్నాయంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. గతంలో యూపీలో అఖిల్ యాదవ్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థి



తులు, ప్రస్తుతం యోగి ఆదిత్యనాథ్ హయాంలో ఉన్న పరిస్థితులను ఈ సందర్భంగా అమిత్ షా సోదాహరణగా వివరించారు.

మిగతా 2లో

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జరిపే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు

### సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

కాంగ్రెస్ ప్రభుత్వంపై సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి సీరియస్ అయ్యారు. ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ఉద్యోగులకు సన్మానాలు.. ఉద్యమకారులకు అవమానాలు ఎదురయ్యాయయని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జరిపే నైతిక హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని విమర్శించారు. తెలంగాణ కోసం



మిగతా 2లో

## సీఎం రేవంత్ రెడ్డిని గద్దె దింపడం ఖాయం

### మందకృష్ణ మాదిగ

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్‌రెడ్డిని రాబోయే రోజుల్లో గద్దె దింపడం ఖాయం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. జూన్ 11వ తేదీలోగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ల పెంపు విషయంలో స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు అందరం సంఘటితమై ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. నమ్మించి సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏవిధంగా మోసం చేసిందో రిజర్వేషన్ పెంపుదల



# కవితకు మరో షాక్

- లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్ పరిగణనలోకి..
- నిందితులుగా ఉన్న వారందరినీ విచారణకు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

దేశంలో సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ కేసులో భాగంగా అరెస్టయి.. తీహార్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో కవితపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌పై రౌస్ ఎవెన్యూ కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. కవితపై దాఖలైన ఛార్జిషీట్‌ను రౌస్ ఎవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుకోవటమే కాకుండా.. జూన్ 3వ తేదీన ఛార్జిషీట్లో పేర్కొన్న నిందితులందరూ కోర్టు ఎదుట హాజరు కావాలంటూ సమన్లు జారీ చేసింది. దీంతో వచ్చే నెల 3న కవితను జైలు అధికారులు కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. విచారణకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని ఈడీ చేసిన వాదనను పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా.. ఉత్తర్వులను రిజర్వ్ చేశారు. తాజాగా ఈరోజు ఈడీ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. మరోవైపు కవిత బెయిల్ పిటిషన్లపై నిన్న (మే 28న) ఢిల్లీ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్డు జడ్జి స్వర్ణకాంత శర్మ తీర్పును రిజర్వు చేశారు. ఈ క్రమంలో రౌస్ అవెన్యూ కోర్టు మాత్రం ఈడీ దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకుని ఇందులో నిందితులుగా ఉన్న వారందరిని విచారణకు పిలవడం ఇప్పుడు సర్వత్రా చర్చ



నీయాంశంగా మారింది. అయితే.. జూన్ 3న ఏం జరగనుందన్నది ఉత్కంఠగా మారింది.

# మార్కెట్‌లో నకిలీ విత్తనాలు

- దొరికిన గంటకే నిందితులు బెయిల్ పై వస్తున్నారు
- రైతు ప్రభుత్వమంటే ఇదేనా?
- ప్రాంతాల వారీగా అవసరైన విత్తనాలు అందించాలి
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మార్కెట్ లో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయని, దొరికిన గంటకే నిందితులు బెయిల్ పై బయటికు వస్తున్నారని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతులకు సరిపడ విత్తనాలు ఇచ్చే స్థితి ఈ ప్రభుత్వ హయంలో లేదని ధ్వజమెత్తారు. ఆయా ప్రాంతాల వారీగా నేల రకాన్ని బట్టి ఏ విత్తనాలు కావాలో కనీస అవగాహన కూడా ఈ ప్రభుత్వానికి లేదని విరుచుకుపడ్డారు. భార్యా పిల్లలతో సహా లైన్లో నిలబడితే కానీ విత్తనాలు దొరికే పరిస్థితి లేదని పాయల్ శంకర్ మండిపడ్డారు. ఆదిలాబాద్ జిల్లాలోనూ డూప్లికేట్ విత్తనాలు దొరికాయని, వాటిని కట్టడి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఆయన ప్రశ్నించారు. చట్టాలు ఎక్కడ పోయాయని విరుచుకుపడ్డారు. ఏ కంపెనీ ఏ

మిగతా 2లో



# 1200 మంది ఫోన్లు ట్యాప్

మొదటిపేజీ తరువాయి

ట్యాపింగ్ సంబంధించిన సమాచారం ధ్వంసం చేయాలని ఆదేశించారని తెలిపారు. ప్రభాకర్ రావు ఆదేశాలతో 50 కొత్త హార్డ్ డిస్క్‌లను తీసుకువచ్చామన్నారు. పాత వాటిలో కొత్త హార్డ్ డిస్క్‌లు ఫిక్స్ చేశామన్నారు. 17 హార్డ్ డిస్క్‌లలో అత్యంత కీలకమైన సమాచారం ఉందన్నారు. 17 హార్డ్ డిస్క్ లను కట్టర్‌తో కట్ చేసి ధ్వంసం చేశామన్నారు. పెద్ద ఎత్తున ఉన్న సీడీఆర్‌తో ఐడీ పీఆర్ డాటా మొత్తాన్ని కూడా కాల్చివేసినట్లు ప్రణీత్ రావు వెల్లడించారు. పెన్ డ్రైవ్‌లు, హార్డ్ డిస్క్, ల్యాప్‌టాప్స్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువుల్లో ఉన్న డాటా మొత్తాన్ని ఫార్మాట్ చేశామన్నారు. ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్‌లన్నింటినీ కూడా నాగోల్ మూసారంబాగ్ మూసిలో పడవేసినట్లు తెలిపారు. ఫార్మాట్ చేసిన సెల్ ఫోన్లు, పెన్ డ్రైవ్లు అన్నిటిని కూడా బేగంపేట నాలాలో పడేసినట్లు ప్రణీత్ రావు తెలిపారు

## తెరుచుకున్న స్కూళ్లు.. సొమ్మసిల్లిన విద్యార్థులు

- విద్యార్థులకు సపర్యలు చేసిన టీచర్లు
- బీహార్‌లో 47 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

విశాలభారతి, బీహార్:



బీహార్‌లో వేసవి సెలవులు ముగియడంతో బుధవారం నుంచి ఆ రాష్ట్రంలో స్కూళ్లను తెరిచారు. అయితే ఉష్ణోగ్రత 47 డిగ్రీలు దాటడంతో ఎండ తీవ్రతను విద్యార్థులు తట్టుకోలేకపోయారు. పలు ప్రాంతాల్లోని స్కూళ్లలో విద్యార్థులు సొమ్మసిల్లిపోయారు. షేక్‌పురా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 16 మంది బాలికలు స్పృహతప్పి పడిపోయారు. టీచర్లు వారికి సపర్యలు చేశారు. ఆటోలు, బైక్‌లపై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ బీహార్‌లో స్కూళ్లను తెరువడంపై విమర్శలు వెల్లువెత్తాయి. గ్రామస్తులు స్కూళ్లకు వెళ్లి టీచర్లతో ఘర్షణపడ్డారు. అలాగే రహదారిని దిగ్బంధించి నిరసన వ్యక్తం చేశారు. సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ స్కూళ్లను తెరువడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాయి. మరోవైపు బీహార్‌లో ప్రభుత్వం, ప్రజాస్వామ్యం లేదని, బ్యూరోక్రసీ మాత్రమే ఉందని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ విమర్శించారు. 'ఉష్ణోగ్రతలు 47 డిగ్రీలకు పైగా ఉన్నాయి. బీహార్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సరిగా లేవు. కానీ సీఎం చేతుల్లో ఏమీ లేదు' అని మండిపడ్డారు.

# మార్కెట్‌లో నకిలీ విత్తనాలు

మొదటిపేజీ తరువాయి

రకం విత్తనాలు తయారు చేస్తుందనేది కూడా క్లారిటీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమది రైతు సర్కారని చెప్పుకుంటుందని, ఫసల్ బీమా పథకంలో రాష్ట్ర వాటా కట్టడంలో కూడా స్పష్టత లేదన్నారు. ఈ సమస్యపై చీఫ్ సెక్రటరీకి మెమొరాండం ఇచ్చామని ఆయన తెలిపారు. కాంగ్రెస్‌కు.. సోనియా, రాహుల్, ప్రియాంకపై ఉన్న ప్రేమ రైతులపై లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వానికి 48 గంటలు సమయం ఇస్తున్నామని, ఆయా ప్రాంతాల వారీగా విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే రైతుల తరపున ఉద్యమం చేస్తామని పాయల్ శంకర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. బీఆర్ఎస్ వైఫల్యాలపై ఫోకస్ పెట్టి తాము తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శలు చేశారు. ఇక ఇప్పుడు తెలంగాణ లోగో, పాట అంటూ కాలం గడిపే యోచనలో ఉందని పాయల్ శంకర్ ధ్వజమెత్తారు.

# రాజాసింగ్‌కు బెదిరింపు కాల్



## డీజీపీకి ఫిర్యాదు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మరోసారి బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయి. గుర్తు తెలియని వ్యక్తులు పలు నంబర్ల నుంచి ఫోన్ చేసి చంపుతామని బెదిరించినట్లు రాజాసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి బెదిరింపులకు గురికావడం ఇదే మొదటిసారి కాదన్నారు. గతంలో ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోలేదన్నారు. అయినా.. బాధ్యతాయుతమైన పౌరుడిగా ఈ పరిస్థితిని పోలీసులకు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈమేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, డీజీపీకి లేఖ రాశారు.

## ప్రజాభవన్, నాంపల్లి కోర్టులో బాంబు పెట్టినట్టు ఫోన్ చేసిన వ్యక్తి అరెస్ట్

ప్రజాభవన్, నాంపల్లి కోర్టులో బాంబు పెట్టినట్టు మంగళవారం డయల్ 100కు ఫోన్ చేసిన వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చిక్కడపల్లి వాసి శివకుమార్‌ను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది.. నాంపల్లి పోలీసులకు అప్పగించారు. గతంలో బైక్ చోరీల కేసులో శివకుమార్ నిందితుడిగా ఉన్నట్టు గుర్తించారు. భార్యతో గొడవపడి మద్యం మత్తులో ఫోన్ చేసినట్టు నిందితుడు వెల్లడించాడు.

# అధికార చిహ్నం ఇదేనా?

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరిపేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోంది. రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా అధికారంలో వచ్చిన కాంగ్రెస్.. జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించాలని భావిస్తోంది. వేడుకల ఏర్పాట్లపై స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి.. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే.. ఇప్పటికే ప్రకటించినట్టుగా తెలంగాణ రాష్ట్ర గీతం, కొత్త అధికారిక చిహ్నన్ని కూడా ఆవిష్కరించేందుకు సన్నాహకాలు చేస్తున్నారు. రాష్ట్ర గీతాన్ని రూపొందించేందుకు అందెశ్రీకి బాధ్యతలు అప్పగించగా.. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణితో కలిసి జయ జయహే తెలంగాణ పాటను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ క్రమంలోనే.. తెలంగాణ రాష్ట్ర కొత్త చిహ్నన్ని రూపొందించే బాధ్యతలను కళాకారుడు రుద్ర రాజేశానికి అప్పజెప్పారు. రుద్ర రాజేశం.. ఇప్పటికే పలు డిజైన్లను రూపొందించి సీఎం రేవంత్ రెడ్డికి చూపించగా.. తుదిరూపుపై జూబ్లీహిల్‌ని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కళాకారుడు రుద్ర రాజేశంతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి హాజరయ్యారు. దీంతో.. కొత్త అధికార చిహ్నం ఎలా ఉంటుందన్న విషయంపై సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ క్రమంలోనే అధికారిక చిహ్నానికి సంబంధించిన మూడు రకాల లోగోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తెలంగాణ కొత్త రాజముద్ర ఇదేనంటూ.. ఆ మూడు లోగోల ఫొటోలను వైరల్ చేస్తున్నారు. వైరల్ అవుతున్న ఫొటోల్లో మొదటి లోగో మధ్యలో పూర్ణకుంభం.. పైభాగంలో మూడు సింహాల రాజముద్ర, కింది భాగంలో చార్మినార్ బొమ్మ ఉంది. పూర్ణకుంభం ఇరువైపులా తంగేడు ఆకులు కూడా ఉన్నాయి. రెండో లోగోలో పైభాగంలో మూడు సింహాల రాజముద్ర, మధ్యలో తెలంగాణ మ్యాప్, కింది భాగంలో హుస్సేన్ సాగర్‌లోని బొమ్మ కనిపిస్తోంది. మూడో లోగోలోనూ.. పైభాగంలో మూడు సింహాల చిహ్నం ఉండగా.. మధ్యలో వెలుగుతున్న సూర్యున్ని తలపించేలా ఓ గుర్తు ఉండి.. దాని చుట్టూ నీటి బిందువుల ఆకారాలు విస్తరించి ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఈ మూడు చిహ్నాల్లో నాలుగు భాషల్లో (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దు) తెలంగాణ పేరు కనిపిస్తోంది. అయితే.. ఈ మూడు చిహ్నాల్లో ఏది నిజమైన అధికార చిహ్నమని ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. అయితే.. వైరల్ అవుతున్న ఈ మూడు చిహ్నాల్లో ఎందులోనూ అమర వీరుల స్థూపానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపించకపోవటం గమనార్హం.

# యూపీలో 70 సీట్లు మావే..

మొదటిపేజీ తరువాయి



1960 అనంతరం.. మళ్లీ రాష్ట్రంలో శాంతి భద్రతలతోపాటు పరిస్థితులు బాగున్నాయని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఇక బుందేల్ ఖండ్ ప్రాంత వాసుల కోసం మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు తీసుకు వచ్చిందని వివరించారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన అనేక సంక్షేమ పథకాల వల్ల రాష్ట్ర ప్రజలు లబ్ధి పొందారని గుర్తు చేశారు. ఆ క్రమంలో వారంతా మోదీకి బాసటగా నిలుస్తారని చెప్పారు. గత ఎన్నికల వేళ రాష్ట్రంలో బీఎస్పీ, ఎస్పీ, ఆర్ఎల్‌డీ, కాంగ్రెస్ పార్టీలకు 43 శాతమే ఓట్ షేర్ ఉండేదన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు పూర్తిగా మారాయని తెలిపారు. నేడు కాంగ్రెస్, ఎస్పీ ఓట్ షేర్ 26 శాతమే ఉందన్నారు. ఇప్పటి వరకు జరిగిన 5 దశల పోలింగ్‌తో బీజేపీకి 310 స్థానాలు వస్తాయని అమిత్ షా జోస్యం చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీ పార్టీ 40 స్థానాలు కూడా గెలుచుకోలేదని.. అలాగే అఖిలేష్ యాదవ్ సారథ్యంలోని సమాజవాదీ పార్టీ 4 స్థానాలు గెలుచుకుంటుందని అమిత్ షా వ్యంగ్యంగా అన్నారు. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే.. రాహుల్ గాంధీ, అఖిలేష్‌యాదవ్ ప్రెస్‌మీట్ పెట్టి.. తమ ఓటమికి ఈవీఎంలే కారణమంటూ పేర్కొంటారని అమిత్ షా ఎద్దేవా చేశారు. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలున్న సంగతి తెలిసిందే.

# హెచ్‌సీఏ టీ20 విజేత మెదక్

- రన్నరప్ గా కరీంనగర్
- ఉత్తమ ప్లేయర్ అఫ్రీదికి రూ.50 వేలు
- అందజేసిన హెచ్ సీఏ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు

విశాలభారతి,స్టేట్ బ్యూరో :



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిర్వహించిన అంతర్ జిల్లాల టీ20 క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీను మెదక్ జిల్లా జట్టు కైవసం చేసుకోగా, కరీంనగర్ రన్నరప్‌గా నిలిచింది. బుధవారం ఉప్పల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్లో టాస్ గెలిచి, తొలుత బ్యాటింగ్‌కు దిగిన మెదక్ 20 ఓవర్లలో 168/4 స్కోరు చేసింది. లక్ష్య ఛేదనలో కరీంనగర్ 20 ఓవర్లలో 145/6 స్కోరు చేసి, ఓటమి పాలైంది. మెదక్ జట్టు 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. మెదక్ బ్యాటర్ మహ్మద్ అఫ్రీది అర్ధ సెంచరీ పూర్తి దా. 40 బంతుల్లో 7 సిక్స్‌లు, 2 ఫోర్ల సహాయంతో 80 పరుగులు రాణించాడు. అఫ్రీదికి హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు రూ.50 వేలు నగదు బహుమతి అందించారు. ఈ వేడుకల్లో జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ ఏడాదిలానే ప్రతి ఏటా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మర్ క్యాంప్ నిర్వహించి, ఆ వెంటనే అంతర్ జిల్లాల టీ20 టోర్నీని నిర్వహిస్తామని చెప్పారు. అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి, త్వరలోనే ఈ టోర్నీకి ఒక దిగ్గజ క్రికెటర్ పేరు పెడతామని తెలిపారు. హైదరాబాద్‌లో శాటిలైట్ అకాడిమీల ఏర్పాటుతో పాటు జిల్లాల నుంచి వచ్చే క్రికెటర్లకు ఇక్కడ శిక్షణ, వసతి సదుపాయం కల్పించే విషయమై కూడా అపెక్స్‌లో చర్చించి, త్వరలో ఒక మంచి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ ఉపాధ్యక్షుడు దల్జిత్ సింగ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కోశాధికారి సీజే శ్రీనివాస్, సీఈఓ సునీల్, కరీంనగర్ జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఆగంరావు, మెదక్ జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి రాజేందర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ఆరు గ్యారెంటీల అమలు లేదు

విశాలభారతి,స్టేట్ బ్యూరో;

ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయడంలేదని, కానీ కొత్తగా ఐదు రకాల లిక్కర్లను పరిచయం చేశారని బీజేపీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్ ఘాటు విమర్శలు చేశారు. నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండాకాలంలో కొత్త బీర్లను తెలంగాణవాసులకు పరిచయం చేసిందని విమర్శలు చేశారు. డిస్టిలర్స్ ను పెంచే క్రమంలో కొత్త మద్యం నియమనిబంధనలను అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాగా ఇప్పుడు కొత్తగా వచ్చిన బీర్లకు సంబంధించిన డిస్టిలర్ గా దిగ్విజయ్ సింగ్ పేరు వినిపిస్తోందన్నారు. పాఠశాలలు మొదలయ్యే క్రమంలో కొత్త మద్యం బ్రాండ్లు పట్టుకు రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కొత్త బ్రాండ్లపై మధ్యప్రదేశ్ లోనే వ్యతిరేక ప్రచారం జరుగుతోందని, దీనివల్ల కొత్త వ్యాధులు వస్తున్నాయని ఆ రాష్ట్రంలో ప్రచారం జరుగుతోందన్నారు. తెలంగాణలో లిక్కర్ పై ఆదాయం పెంచుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీపై చిత్తశుద్ధి లేని రేవంత్ రెడ్డి ప్రభుత్వం లిక్కర్ పై ఎనలేని ప్రేమ చూపిస్తోందని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్‌కు దశాబ్ది ఉత్సవాలపై విపరీతమైన ప్రేమ కలిగిందని, ఈ ఉత్సవాలకు సోనియాను పిలుస్తున్నారని, అయితే ఆమెను ఏ హోదాలో ఆహ్వానిస్తున్నారనేది చెప్పాలన్నారు. అమలుకాని హామీలు ఇస్తున్నట్లే సోనియాగాంధీని కూడా ఆహ్వానిస్తున్నారని సుభాష్ ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని కలలు కంటున్నారన్నారు. ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ తో పాటు స్టాంప్ పేపర్ల రేట్లు కూడా పెంచుతున్నారన్నారు.

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిశోర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ చాలా దారుణమైన అంశంగా పేర్కొన్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఏదేదో మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని పక్కదారి పట్టేలా ప్రవర్తించారని చురకలంటించారు. అన్ని వర్గాలకు చెందినవారి ఫోన్లను నిఘా పెట్టి ట్యాప్ చేయించారని ఆయన విమర్శించారు. కర్నాటకలో ఫోన్ ట్యాపింగ్ జరిగితే అక్కడ సీబీఐ ఎంక్వైరీ వేశారని, కాళేశ్వరం అక్రమాలు బయటపడాలంటే సీబీఐ ఎంక్వైరీ వేయాలని కాంగ్రెస్ అడిగి.. ఇప్పుడు తమకు సీబీఐపై నమ్మకం లేదని చెప్పడం దేనికి నిదర్శనమని పోరెడ్డి కిశోర్ రెడ్డి ప్రశ్నించారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జరిపే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు

మొదటిపేజీ తరువాయి

పనిచేసిన వాళ్లను కాంగ్రెస్ ప్రభుత్వంలో అవమానిస్తున్నారని తెలిపారు. ఆనాడు డీజీపీగా ఉన్న మహేందర్‌రెడ్డిపై సీఎం అనేక వ్యాఖ్యలు చేశారని పాశం యాదగిరి గుర్తు చేశారు. నేడు అదే మహేందర్‌రెడ్డిని తీసుకొచ్చి పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను అప్పగించారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఎన్నడూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనలేదని అన్నారు. దానం నాగేందర్, రంజిత్ రెడ్డి ఏమైనా ఉద్యమకారులా అని ప్రశ్నించారు. జయజయహే తెలంగాణ గీతానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా తెలంగాణ వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. ఆంధ్రాకు చెందిన కీరవాణీకి తెలంగాణ గురించి ఏం తెలుసని ప్రశ్నించారు

# సీఎం రేవంత్ రెడ్డిని గద్దె దింపడం ఖాయం

మొదటిపేజీ తరువాయి

నిర్లక్ష్యమే నిదర్శనమని అన్నారు. ఆయా వర్గాలను నమ్మించేందుకు అదే వర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను చేవెళ్లకు తీసుకొచ్చి ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ పెంచుతున్నట్లు డిక్లరేషన్ చేయించారన్నారు. అలాగే బీసీ వర్గానికి చెందిన కర్ణాటక ప్రస్తుత సీఎం సిద్దరామయ్యను కామారెడ్డికి తీసుకొచ్చి ఆయనతో బీసీ డిక్లరేషన్ చేయించారన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు కావస్తున్నా రిజర్వేషన్ పెంపు విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. అధికారం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను మోసం చేసి, మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని మండిపడ్డారు. ఇప్పుడు రిజర్వేషన్ పెంపు సాధించుకోకపోతే నష్టపోయేది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలేనని అన్నారు. అందుకుగాను జూన్ 11వ తేదీలోగా రిజర్వేషన్ పెంపుపై సీఎం నిర్ణయం తీసుకోని పక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా సంఘటితం కావాలని మంద కృష్ణమాదిగ పిలుపునిచ్చారు.

# జూన్ 3 నుంచి లాసెట్

మూడు సెషనలో పరీక్ష ▪ లాసెట్ కన్వీనర్ వెల్లడి



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

లాసెట్, పీజీఎల్‌సెట్ పరీక్షను తెలంగాణ వ్యాప్తంగా వచ్చే నెల 3వ తేదీన నిర్వహించనున్నారు. మొత్తం మూడు సెషన్లలో ఈ పరీక్ష నిర్వహిస్తుండగా రెండు సెషన్లలో మూడేళ్ల లాసెట్ కోర్సుకు, చివరి సెషన్ లో ఐదేండ్ల లాసెట్ కోర్సు ప్రవేశానికి, పీజీఎల్ సెట్ కు ఎగ్జామ్ నిర్వహించనున్నారు. తొలి సెషన్ ఉదయం 9 గంటల నుంచి 10:30 వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 12:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మూడో సెషన్ సాయంత్రం 4 గంటల నుంచి 5:30 వరకు నిర్వహిస్తున్నారు. కాగా లాసెట్ కు మొత్తం 50,684 మంది దరఖాస్తు చేసుకున్నట్లు లాసెట్ కన్వీనర్ విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాగా ఇందులో మూడేండ్ల లాసెట్ కోర్సుకు 36,079 మంది, ఐదేండ్ల లాసెట్ కోర్సుకు 10,197 మంది దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. కాగా పీజీఎల్ సెట్ కు 4408 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలతిపారు. ఇదిలా ఉండగా రాష్ట్రవ్యాప్తంగా లాసెట్ కు 68 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాగా తొలి రెండు సెషన్లకు 68 కేంద్రాలుండగా మూడో సెషన్ కు 50 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు స్పష్టంచేశారు. కాగా అభ్యర్థులు http://lawcet.tsche.ac.in వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చని కన్వీనర్ సూచించారు.

# 8 మందిని హత్య చేసి ఆత్మహత్య చేసుకున్నాడు

## మానసిక స్థితి కారణమని పోలీసుల అనుమానం



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

ఓ వ్యక్తి తమ కుటుంబానికి చెందిన 8 మందిని హత్య చేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మధ్యప్రదేశ్‌కు చెందిన చింద్వారా జిల్లాలోని బోదల్ కచ్చార్ గ్రామంలో జరిగింది. కుటుంబసభ్యులను హత్య చేసిన వ్యక్తి మానసికంగా స్థిమితంగా లేనట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రానికి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆ గ్రామానికి చింద్వారా కలెక్టర్, ఎస్పీ వెళ్లారు. ఈ ఘటన పట్ల పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు. మంగళవారం రాత్రి కుటుంబసభ్యులపై అటాక్ చేసినట్లు ఎస్పీ ఖత్రి తెలిపారు. సోదరుడు, కోడలు, భార్యతో పాటు మరో చిన్నారిని కూడా ఆ వ్యక్తి హత్య చేశాడు. అందర్నీ హత్య చేసిన తర్వాత ఆ వ్యక్తి సమీపంలో ఉన్న ఓ చెట్టుకు ఉరి వేసుకున్నాడు. ఆ కుటుంబానికి చెందిన ఒక్క చిన్నారి మాత్రమే ఆ దాడిలో గాయాల వల్ల బయటపడ్డాడు. ప్రస్తుతం ఆ చిన్నారికి చికిత్స అందిస్తున్నారు. ఏ కారణం చేత ఆ వ్యక్తి హత్యకు పాల్పడ్డాడో తెలియదు. ఆ కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు.



# కంటైనర్‌లో ఊపిరాడక 16 ఎద్దులు మృతి

అక్రమంగా తరలిస్తున్న ముఠా పట్టివేత

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

అక్రమంగా ఎద్దులను తరలిస్తున్న నలుగురు తమిళనాడు వాసులను సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి చెక్‌పోస్టు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీటిని తరలిస్తున్న కంటైనర్‌లో ఊపిరాడక 16 ఎద్దులు మృతి చెందినట్లు గుర్తించారు. మరో తొమ్మిదింటిని గోశాలకు తరలించారు. ఒక ఎద్దుకు చికిత్స అందిస్తున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూర్యాపేట నుంచి ఏపీ వైపు వెళ్తుండగా కంటైనర్ పోలీసులకు పట్టుబడింది. మృతిచెందిన ఎద్దులకు పశువైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.

# స్పౌజ్ బదిలీలపై నిర్ణయం తీసుకోవాలి

- 317 బాధితులకు న్యాయం చేయాలి
- 2010 కంటే ముందు నియామకమైన వారికి టెట్ మినహాయించాలి
- పీఆర్టీయూ తెలంగాణ సంఘం డిమాండ్



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో మిగిలిపోయిన 13 జిల్లాలకు సంబంధించి స్పౌజ్ బదిలీలు చేపట్టాలని, ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, పర్వతి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈమేరకు సచివాలయంలో బుధవారం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంను వారు కలిసి విద్యారంగంలోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆశయం సరిగ్గా నెరవేరాలంటే బదులు తెరువక ముందే స్పౌజ్ బదిలీలతో పాటు 317 జీవో బాధితులకు కూడా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది సెప్టెంబర్ లో బదిలీలు జరిగి ఇంకా రిలీవ్ అవ్వని ఉపాధ్యాయులను కూడా వెంటనే రిలీవ్ చేయాలని ఉమాకర్ రెడ్డి, సత్యనారాయణ పేర్కొన్నారు. మోడల్ స్కూళ్లలో ఉపాధ్యాయుల బదిలీలు కూడా చేపట్టాలన్నారు. ఎన్నికల కోడ్ వల్ల నిలిచిపోయిన జోన్ 2 పదోన్నతులు వెంటనే చేపట్టాలని, మార్చి, ఏప్రిల్, మే లో రిటైర్ అయిన వారికి పదోన్నతి అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశ్యారు. ఉపాధ్యాయులందరికీ పదోన్నతులు ఇస్తూ, బదిలీలు జరిపించాలన్నారు. అలాగే 2010 కంటే ముందు నియామకమైన వారికి టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని వినతిలో పేర్కొన్నారు. ఈ విద్యాసంవత్సరం ప్రారంభానికే ముందే భాషా పండితులు, పీఈటీల అప్ గ్రేడేషన్ ప్రక్రియను సైతం పూర్తిచేయాలని పేర్కొన్నారు. కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో కేర్ టేకర్లను నియమించాలని, మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలని, మహిళా ఉపాధ్యాయులకు 27 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలన్నారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన వారిలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ యుగంధర్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర కార్యదర్శి వనం శ్రీనివాస్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ రవీందర్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, రాష్ట్ర సహ అధ్యక్షుడు వంగపల్లి సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.



## గ్రూప్ 1 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- **మొదటిసారిగా బయోమెట్రిక్ పద్ధతిన పరీక్షలు**
- **జిల్లాలో 93 సెంటర్లు , 55,692 మంది అభ్యర్థులు**
- **పరీక్ష హాల్ లోకి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు**
- **రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక**

**ఇబ్రాహీంపట్నం,విశాలభారతి:** జూన్ 9న నిర్వహిస్తున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలను అనుసరిస్తూ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీలోని కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో బుధవారం జిల్లా కలెక్టర్ శశాంక , జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి గ్రూప్I ప్రిమిలినరి పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్I ప్రిలిమినరీ పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మొదటి సారిగా బయో మెట్రిక్ పద్ధతిన పరిక్షలు నిర్వహిస్తున్నరని అన్నారు. మొత్తం సెంటర్లు 93 సెంటర్లలో, 55,692 మంది గ్రూపI పరీక్షలకు హాజరవుతున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ నియమనిబంధనలకు లోబడి పరీక్షా కేంద్రాలలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని సూచించారు. టాయిలెట్స్, త్రాగునీరు, ఫాన్స్, లైట్స్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ఎగ్జామ్ క్యాంపస్ లోకి చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప ఎవరికి సెల్ ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతించవద్దని తెలిపారు. డిపార్ట్మెంటల్ అధికారులు పరీక్ష రోజున ఉదయం 8 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రం నుండి ఎవరు కూడా బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్లు డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ నిర్మాణాలకు అండ ఎవరు ?

- **ఆదిభట్ల మున్సిపాలిటీ లో అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణాలు**
- **నాయకుల అండదండలు... పట్టించుకోని అధికారులు**
- **పాక్షికంగా కూల్చివేతలు**

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** సందిట్లో సడేమియా అన్న చందంగా తయారైంది ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా బిల్డింగ్ లు నిర్మించే వారి పరిస్థితి. సామాన్యుడు ఇల్లు నిర్మించుకోవాలంటే సవాలక్ష నిబంధనలు వేసే పంచాయతీ అధికారులు పెద్ద పెద్ద భవనాలు నిర్మించే వారి పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పైరవీకారుల అండదండలతో అనుమతులు లేకుండానే దర్జాగా భవనాలు నిర్మిస్తున్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ లో జీ ప్లస్ టూ (బహుళ అంతస్తుల) కు మాత్రమే అనుమతులు ఉన్నాయి. కానీ జీ ప్లస్ టూ కి పర్మిషన్లు తీసుకొని నాలుగు నుంచి ఐదు ఫ్లోర్ ల వరకు అక్రమంగా ఇళ్లు నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అధికారుల కనుసన్నలలో ఇంటి నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారని అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నా , అధికారులు తీసుకునే చర్యలు మాత్రం శూన్యం. అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించడం ప్రజలకు ఎలాంటి సందేశం వెళ్తుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా మంగళ్ పల్లి , టీసీఎస్ , కొంగర కలాన్ , ఆదిభట్ల లో విచ్చల విడిగా బిల్డింగ్ లా నిర్మాణం జరుగుతున్నాయి. జిల్లా సంబంధిత అధికారులు ఈ నిర్మాణంపై చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల ప్రజలకు అనేక అనుమానాల, అపోహాలు కలుగుతున్నాయి. చర్యలు తీసుకోవడంలో అధికారులపై నాయకుల ఒత్తిడి ఏమైనా ఉందా అని ప్రజలు అనుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఇంటి నిర్మాణం చేపడితే ఎవరికి ఎలాంటి అభ్యంతరం ఉండదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు...

**ఉదయం కూల్చివేతలు.. రాత్రిళ్ళు నిర్మాణాలు .....**

మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ నిర్మాణాలను దాదాపు 13 ఇళ్లను అధికారులు జెసిబి సాయంతో కూల్చివేశారు. అయితే తిరిగి కూల్చినవాటిని కొన్నింటిలో రాత్రికి రాత్రే నిర్మించుకుంటున్నారు. ఇలా పలుచోట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకుల అండదండలతో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. వాటిపై జిల్లా అధికారులు , మున్సిపల్ అధికారులు ఏమి చేస్తారో వేచి చూడాలి.



## చిన్న పిల్లలకు వ్యాక్సిన్ పంపిణి

**విశాలభారతి,ముషీరా బాద్ ;** అడికిమెట్ డివిజన్ పరిధిలోని విద్యానగర్ లో స్థానిక అచ్యుత్ రెడ్డి మార్గ్ లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం వద్ద మేర సంఘం డివిజన్ నాయకులు టైలర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు వ్యాక్సిన్ పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్ర మహిళా సభ వైద్యులు డా. సైదా రౌసర్ నజీనా, సిస్టర్ మహేశ్వరి, ఆశ వర్కర్ శీరీష జ్యోతిలు తమ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సురేందర్, మేర సంఘం సభ్యులు పాల్గొన్నారు



## భూ సేకరణ పేరిట రైతులను వేదిస్తే ఊరుకోం

- **జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి**
- **రిక్రియేషన్ జోన్ రైతులతో సమావేశమైన మంచిరెడ్డి**

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రిక్రియేషన్ జోన్ పేరిట బలవంతంగా రైతులనుండి భూసేకరణ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని, రైతులను వేదిస్తే చూస్తూ ఊరుకునేది లేదని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. హెచ్ఎండీఏ గ్వార్ ల్యాండ్ పూలింగ్ చేయడానికి ఇబ్రహీంపట్నం, శేరిగూడ , ఉప్పరిగూడ , పోచారం, కప్పాపహాడ్, తుర్కగూడ, చర్లపటేల్ గూడ, కర్ణంగూడ గ్రామాలకు చెందిన రైతులు, రైతునాయకులతో బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో సమావేశమై చర్చించారు. లేక్ డెవలప్మెంట్ ఫోన్, రిక్రియేషన్ జోన్ పెట్టి ఎనిమిది గ్రామాలతో పచ్చటి పంటపోలాలను సేకరించడానికి జరుగుతున్న కుట్రలను తిప్పికొడతామని అన్నారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు రైతులనుండి భూసేకరణ చేసే ప్రసక్తే ఉండదని చెప్పిన కాంగ్రెస్ నాయకులు నేడు దొడ్డిదారిలో రైతుల భూములను గుంజుకునే ప్రయత్నాలు చేయడమెంటని మండపడ్డారు. హెచ్ఎండిఏ అధికారులు గ్రామాల్లో కి వచ్చి లావణి పట్టా భూములకు ఎకరాకు 600 గజాలు, పట్టాభూములకు ఎకరాకు 1740 గజాలు చొప్పున ప్లాట్లు ఇస్తామని, భూములు రాసివ్వమని వెంటపడుతున్నారనీ రైతులు కిషన్ రెడ్డికి తెలిపారు. పరిశ్రమలకోసం, ప్రజా అవసరాలకోసం ప్రభుత్వం భూసేకరణ చేయాలి కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి పంటపోలాలను గుంజుకోవడమేమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతులు అధికారులకు పొరపాటునా కూడా అంగీకార పత్రాలు ఇచ్చి మోసపోవద్దని, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తోందని అన్నారు. గ్రామాలవారిగా రైతుల సమావేశాలు ఏర్పాటు చేసి రైతులను సంఘటితం చేయాలని రైతు నాయకులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మెన్ సత్తు వెంకటరమణ రెడ్డి , మున్సిసర్ మాజీ వైస్ ఛైర్మెన్ ఆకుల యాదగిరి , జిల్లా సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, మాండల పార్టీ అద్యక్షుడు బుగ్గ రాములు, మున్సిపల్ అధ్యక్షుడు ఆల్వాల్ వెంకటరెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు మొద్దు అంజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## చాకరిమెట్ల ఆంజనేయ స్వామిని దర్శించుకున్న నీలం మధు

**పటాన్ చెరు,విశాలభారతి:** నర్సాపూర్ నియోజకవర్గంలో ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి వారిని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మదన్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఇంచార్జ్ ఆవుల రాజీరెడ్డిలతో కలిసి దర్శించుకున్నారు. శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆదేశానుసారం ఆలయంలో నిర్వహించిన మహా రుద్రం, సహస్ర శ్రీ సూక్తం, సహస్ర మన్యు సూక్తం, పురుష సూక్తం, లక్ష తమలార్చన, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ ప్రత్యేక పూజలలో నీలం మధు పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొన్నారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మెదక్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, కమల పుల్ సింగ్, మండల అధ్యక్షులు మల్లేష్, సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ లాలిత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కవితను కాపాడేందుకే ఫోన్ ట్యాపింగ్

- **ఈ కేసులో పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేశారు**
- **ఇది దేశ ద్రోహమే**
- **కాళేశ్వరం అవినీతిపై సీఎం బ్యాక్ స్టెప్**
- **ట్యాపింగ్ అంశంలోనూ అదే తీరు**
- **ఢిల్లీ పెద్దల ఒత్తిడితోనే రాజీపడ్డారు**
- **రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్**

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**



ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ డబుల్ డిజిట్ సాధించడం ఖాయమని, ఆగస్టు సంక్షోభం వస్తే తాము రేవంత్ సర్కార్ ను ఏమాత్రం రక్షించబోమని రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం అవినీతిని వెలికితీస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మీన మేషాలు లెక్కపెడుతున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ లో కేసీఆర్ పోలీస్ వ్యవస్థను దుర్వినియోగం చేశారని ఆయన ఫైరయ్యారు. ఇది సామాన్య నేరం కాదని, దేశ ద్రోహంగా ఆయన పేర్కొన్నారు. దేశ ద్రోహులను ఏమాత్రం ఉపేక్షించవద్దని లక్ష్మణ్ అన్నారు. ఈ కేసులో సూత్రధారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేస్తున్నారని విమర్శలు చేశారు. ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల ఒత్తిడితో రేవంత్ ఈ కేసులో రాజీ పడ్డారని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. రేవంత్ కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడే అని, అయినా ఆయన ఏం చేయలేని స్థితిలో ఉన్నారని చురకలంటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అనేది ఈ వ్యవహారంతో తేలిపోయిందని లక్ష్మణ్ తెలిపారు. ఎన్నికల తర్వాత ఇండియా కూటమిలో బీఆర్ఎస్ చేరుతుందన్నారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేశారనే ఆరోపణలతో ఢిల్లీ బీజేపీ నేతను అరెస్టు చేసే ప్రయత్నం చేశారని, కవితను కాపాడేందుకు ఈ కేసును వాడుకున్నారని లక్ష్మణ్ తెలిపారు. అందెశ్రీ పాటను అధికార గీతం చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు వెల్లడించారు.



## చెరువులో అక్రమ నిర్మాణం కూల్చివేత

- **రంగంలోకి జిహెచ్ఎంసి అధికారులు**
- **వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ ఆదేశాలతో కూల్చివేతలు**

**శేరిలింగంపల్లి,విశాల భారతి :** శేరిలింగంపల్లి మండల పరిధిలోని ఖాజాగుడ పెద్ద చెరువు బఫర్ జోన్ లో కొందరు కబ్జా రాయుళ్లు అక్రమంగా చెరువు బఫర్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. దీనిపై స్థానికులు నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుకున్న వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులను చెరువు బఫర్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణలను కూల్చివేయాలని ఆదేశించారు.దీంతో బుధవారం జిహెచ్ఎంసి అధికారులు, అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత సిబ్బందితో కలిసి జెసిబి సహాయంతో అక్రమ నిర్మాణాలు పూర్తి స్థాయిలో కూల్చివేసి నేలమట్టం చేసారు.ఈ మేరకు జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి మండల పరిధిలో విలువైన చెరువు స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదన్నారు. చెరువు స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్నేహ శబరిష్ ఆక్రమాణదారులను హెచ్చరించారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ**

**శేరిలింగంపల్లి,విశాలభారతి;** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని ఆపదలో ఉన్నవారిని అపన్న హస్తంలా ఆదుకుంటుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ అన్నారు. బుధవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కాజాగుడా హరిజన బస్తి కి చెందిన దినాకర్ కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ. 2 లక్షల 30 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను బాధిత కుటుంబానికి కార్పొరేటర్లు రోజాదేవి రంగరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఆదుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్, హరినాథ్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లాంగ్ స్టాండింగ్ తో ముడిపెట్టొద్దు

- **మేము కోరుకున్న చోటే బదిలీ చేయండి**
- **దృష్టి లోపం వల్ల ఐరిష్ స్కాన్ కష్టం**
- **మిమ్మల్ని మినహాయించండి**
- **బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్**

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

దృష్టి లోపంతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు లాంగ్ స్టాండింగ్ తో సంబంధం లేకుండా తాము కోరుకున్నట్లయితే అదే స్థానంలో కొనసాగించేలా చూడాలని, ఒకవేళ ఉద్యోగి కోరుకున్నట్లయితే సర్వీస్ తో సంబంధం లేకుండా బదిలీకి అవకాశం కల్పించాలని బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సెక్రటేరియట్ లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశానికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో దృష్టిలోపంతో బాధపడుతున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు బ్లైండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. జూన్ రెండో వారంలో బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయబోతున్నట్లుగా వస్తున్న వార్తల నేపథ్యంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి వినతి అందించినట్లు చెప్పారు. దృష్టిలోపం కలిగిన ఉపాధ్యాయులకు ఐరిష్ కెమెరా ద్వారా స్కాన్ చేయడంలో సమస్యలు తలెత్తుతాయని, అందుకే తమకు దీని నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన వారిలో విజయసాగర్, రవీందర్ తదితరులు ఉన్నారు.



## విత్తనాల కొనుగోలుపై జాగ్రత్త పాటించాలి

**మరిపెడ, విశాలభారతి:** రైతులు విత్తనాలు కొనుగోలుపై జాగ్రత్తలు పాటించాలని,వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని వీరారం ఏఈఓ చెక్కిళ్ళ శ్వేత సూచించారు. బుధవారం వీరారం,ఉల్లేపల్లి,భూక్య తండా గ్రామాలలో పర్యటించి విత్తనాలను కొనుగోలలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలం పంటలు సాగు అవసరమైన విత్తనాలు కొనుగోలు దేశంలో సరైన అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో జరిగే పంట నష్టాలు తగిన పరిహారం పొందొచ్చు అన్నారు గ్రామాలలో రాత్రికి రాత్రి వచ్చి విక్రయించే నకిలీ విత్తన దారులు నుంచి విత్తనాలు విక్రయించవద్దని,బిజీ3 పేరుతో చలామణి అవుతున్న హెచ్ టి పత్తి విత్తనాలను జిఈఏసి అనుమతి లేనందున ఈ రకమిత్తనాలను కొనుగోలు చేయడం అమ్మడం సాగు చేయడం చట్టరీత్యా నేరం అన్నారు.లూజుగా ఉన్న సంచలనం పగిలిన ప్యాకెట్లను డబ్బాలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితిలో కొనరాదని కొనుగోలు చేసినచో భారీ నష్టాన పడతారన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణ యజమాన్య దారుడు నుంచి రసీదు తప్పనిసరిగా తీసుకొని భద్రపరచుకోవాలన్నారు. విక్రయించిన విత్తనాల ప్యాకెట్ బిల్లులను వంటకాలు పూర్తి వరకు భద్రపరచుకోవాలని తద్వారా జన్యు స్వేచ్ఛత లోపాల వల్ల లేదా మొలక శాతం తక్కువ అయినప్పుడు యజమాన్యం నుంచి తగిన పరిహారం కోరే హక్కు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జర్పుల లక్ష్మణ్ నాయక్,భుక్య జాల్లు నాయక్, మాలోత్ శక్రు నాయక్, హరి నాయక్, కిషన్ నాయక్, సిరి నాయక్, తేజావత్ నాను నాయక్, భద్రు నాయక్, వెంకన్న నాయక్, రామన్న నాయక్, లక్పతి నాయక్, రమేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చూడాలి

**గతంలో అక్రమాలకు పాల్పడ్డవారిపై నిఘా ఉంచాలి**



**సూర్యాపేట, విశాలభారతి:** నకిలీ విత్తనాలు సరఫరా జరగకుండా చూడాలని, గతంలో అక్రమాలకు పాల్పడ్డవారిపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. నకిలీ విత్తనాల నివారణ అంశంపై పోలీస్, వ్యవసాయ శాఖ అధికారుల సమన్వయ సమావేశం బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల రైతులు, వ్యవసాయం నష్టపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని , తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు గుర్తించి సీజ్ చేయాలని , నకిలీ విత్తనాల వల్ల జిల్లాలో ఒక్క రైతు కూడా నష్టపోవద్దని అన్నారు. జిల్లాలో డీఎస్పీ ల అధ్వర్యంలో వ్యవసాయ అధికారులతో కలిసి టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేశాం అన్నారు. రాష్ట్రానికి దేశానికి వ్యవసాయం ముఖ్యమైన ఆధారం అలాంటి వ్యవసాయం చేసే రైతులు ఆరుగాలం కష్టపడి నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత కూడా విత్తన, ఎరువుల డీలర్ల పై ఉన్నదని, విత్తన వ్యాపార డీలర్స్ బాధ్యతగా మంచి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాల నివారణకు కట్టుబడి ఉన్నందున, రైతులకు నష్టం జరగకుండా అండగా ఉండాలని ఆదేశించారు. పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులతో మండల, సర్కిల్, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి నకిలీ విత్తనాలు ముందుగానే గుర్తిస్తాం అన్నారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రా రాష్ట్రానికి ముఖ్య సరిహద్దుగా ఉన్నదని , కృష్ణ పట్టి వెంట నకిలీ విత్తనాలు ఎక్కువగా సరఫరా అయ్యే అవకాశం ఉన్నదని , నకిలీ విత్తనాల సరఫరా అనేది ఇక్కడ క్లిష్టమైన సమస్య అని తెలిపినారు. ముందస్తు తనిఖీలు, రైతులకు అవగాహన కల్పించడం, డీలర్స్ కు అవగాహన కల్పించడం, సరిహద్దు లలో పటిష్టమైన నిఘాతో నకిలీ విత్తనాలు నివారించాలని ఎస్పీ కోరినారు. జిల్లాలో పత్తి, మిర్చి పండించే రైతులు ఎక్కువగా ఉంటారు కావున వారితో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచాలని అన్నారు. గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారి పై నిఘా ఉంచాలని , సస్పెక్ట్ సీట్స్ నమోదు చేస్తాం అన్నారు. గ్రామాల్లో రైతులకు, సమన్వయ సమితిలకు, రైతు సంఘాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , సహాయ సహకారాలు అందించే విధంగా అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. సమావేశంలో ఎస్పీ నాగేశ్వర రావు, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి నాగయ్య, డీఎస్పీ లు రవి, శ్రీధర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ డీఎస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సీఐలు, ఎస్ ఐ లు, మండల వ్యవసాయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య**

**సూర్యాపేట, విశాలభారతి:** జూన్ 10న హైదరాబాద్ లో ని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ చట్ట రక్షణకై" గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళ్లు " అనే అంశంపై రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, ఉపాధి హామీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బిజెపి అధికారంలోకి వచ్చిన ఈ పది సంవత్సరాల కాలంలో కూలీల హక్కులను హరించి చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రను చేస్తున్నదని విమర్శించారు. కూలీల డిమాండ్ కు అనుగుణంగా పనులు కల్పించడం లేదని తక్కువ మందికి పని కల్పిస్తున్నారని ఈ వారం పని కల్పించిన గ్రూపుకు తర్వాత వారంలో పని కనిపిస్తున్నారని గ్రామంలో 20 పనులు మాత్రమే చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం చాలా దారుణం అని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పల్లి సైదులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా ఆఫీస్ బేరర్స్ నరసాని వెంకటేశ్వర్లు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, షేక్ పఠాన్ మహబూబ్ అలీ, కడెం కుమార్, మిట్టపల్లి లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు, వనం సోమయ్య, కొల్లూరు బాబు, లింగయ్య, పాల్గొన్నారు.




## అమరవీరుల ఆశయ సాధనలో అంకితం అవుదాం

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**

**బయ్యారం, విశాలభారతి:** భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం రక్త తర్పణ చేసిన కాచన పల్లి అమరవీరుల ఆశయ సాధనలో అంకితం అవుతామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. కాచన పల్లి అమరవీరుల 33 వ వర్ధంతి సందర్భంగా గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి కాచనపల్లి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం పూలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. రాజ్యం బూటకపు ఎన్కౌంటర్లు చేయిస్తుందనటానికి సజీవ ఉదాహరణే గొందిగూడెం, కాచన పల్లి లలో చేసిన బూటకపు ఎన్కౌంటర్లని, ఆ ఎన్కౌంటర్లో వృద్ధుడిగా ఉన్న కోటన్న, గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఉన్న చింతా లక్ష్మి, టేకులపల్లి మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గా ఉన్న నోముల పరశురాములు, రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా ఉన్న నంబూరి సీతారామారావు, గర్భవతి అయిన తన భార్య సుశేనా లను అత్యంత కిరాతకంగా, దుర్మార్గంగా చిత్రహింసలకు గురి చేసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకులు రామగిరి బిక్షం, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్, పార్టీ నాయకులు బీరెడ్డి సంగన్న, కూనూరి యుగేందర్, జగ్రిపోతుల బుచ్చయ్య, వీరబోయిన ఐలయ్య, ఏనుగుల మురళి, కొదుమూరి నాగేశ్వరరావు, చల్ల సత్యం, సోమారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మారుతి నర్సింగ్ కాలేజ్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**తోకల దుర్గ ప్రసాద్ ఎమ్మార్పీఎస్**



**భద్రాచలం, విశాలభారతి:** మారుతి నర్సింగ్ కాలేజ్ అనుమతులు రద్దు చేయాలి కారుణ్య మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని తోకల దుర్గాప్రసాద్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులకు అండగా నిలబడతాం అని అమాయక విద్యార్థుల నుంచి కోట్ల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ వాళ్లకి కనీస సౌకర్యాలు సెక్యూరిటీ కల్పించలేనటువంటి కాలేజీ యజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని దళిత బిడ్డ 18 సంవత్సరాల వయసు గల కారుణ్య అనుమానస్పద మృతి చాలా బాధాకరం. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి సంఘటన జరిగిందనీ ఆయన ఆరోపించారు. కారుకులైనటువంటి వారిపై కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో భారత్ బంద్ కి పిలుపునివ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలో ఉన్నటువంటి అలాంటి కాలేజీలపై వారి అనుమతులపై తక్షణమే విజిట్ చేసి అనుమతులు లేని అనుమతులు ఉండి ప్రభుత్వ నిబంధనలు పాటించని కాలేజీలపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.



## విత్తనాల కొనుగోళ్లపై రైతులు అప్రమత్తంగా ఉండాలి

**చిట్యాల, విశాలభారతి:** విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి గిరిబాబు తెలిపారు. చిట్యాల మండలంలోని వనిపాకల, గుండ్రాంపల్లి, తాళ్ల వెల్లంల, పిట్టంపల్లి గ్రామాలలో పత్తి విత్తనాలు కొనుగోళ్ళలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఏఓ మాట్లాడుతూ గ్రామాలలో కానీ మండలంలో కానీ అదికృత (లైసెన్స్) విత్తన డీలర్ వద్దనే రైతులు విత్తనాలు తీసుకోవాలని అలాగే పత్తి పంట దిగుబడి వచ్చే వరకు విత్తనాలు కొనుగోలు చేసిన రసీదును భద్రపరచుకోవాలని సూచించారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ, ముగిసే కాలం తేదీని చూసుకోవాలని గ్రామాలలో తక్కువ ధరకు విత్తనాలు అమ్మే వారి వివరాలు అలాగే పక్క జిల్లాల నుండి పక్క రాష్ట్రాల నుండి తీసుకొచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు (లూజ్ విత్తనాలు) అమ్ముతున్నట్లు తెలిస్తే వెంటనే విస్తరణ అధికారులకు(ఏఈఓ) తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వీణ కుమారి, మోపిన్, మనీషా, శ్రీ వికాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## ఒలంపియాడ్ లో ఠాగూర్ విద్యార్థుల ప్రభంజనం

**నకిరేకల్, విశాలభారతి:** గత ఫిబ్రవరి నెలలో సెమ్స్ నిర్వహించిన ఒలంపియాడ్ పోటీ పరీక్షల్లో చిట్యాల పట్టణానికి చెందిన ఠాగూర్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీ పరీక్షల్లో ఏడవ తరగతికి చెందిన పొట్లపల్లి సాయి యశ్వంత్ రాష్ట్ర స్థాయి 4వ ర్యాంక్, 9వ తరగతికి చెందిన పి గాయత్రి రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకులు సాధించారు. జోనల్ స్థాయిలో మూడవ తరగతికి చెందిన సిద్ధార్థ్, ఎండీ అధిబా, 10వ తరగతి పూర్తి చేసుకున్న బోయపల్లి వెన్నెలలు వరుసగా 7, 8, 9, 10, ర్యాంకులను సాధించి శబాష్ అనిపించారు. త్వరలోనే విజేతలకు నగదు బహుమతితో పాటు సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్ విద్యార్థులను అభినందించారు.

## అంజలి స్కూల్ లో మెరిసిన అరుదైన మే ఫ్లవర్ మొక్క



**పాలకీడు, విశాలభారతి:** నేరేడు చర్ల మండల కేంద్రంలోని అంజలి స్కూల్ లో ఈ మే ఫ్లవర్ మొక్క కనిపించింది. ఏడాదంతా ఈ పూలు కనిపించవు. సంవత్సరంలో ఒకసారి పూచే ఈ పూల కోసం అందరూ వేచి చూస్తూ ఉంటారు.చక్కటి వర్ణం, ఆకారంతో ఆకట్టుకుంటున్నాయి. ప్రతి ఏటా మే నెల(May Month)లో పూచే ఈ పూలను మే ఫ్లవర్స్ అని పిలుస్తారు. గుబురుగా, బంతి ఆకారంలో, ఎర్రటి వర్ణంతో అందరినీ ఆకర్షిస్తున్నాయి. ఏడాదంతా ఈ పూలు కనిపించవు. సంవత్సరంలో ఒకసారి పూచే ఈ పూల కోసం అందరూ వేచి చూస్తూ ఉంటారు. బంతి, చామంతి, గులాబి, కనకాంబరం, లిల్లి ఇలా ఎన్ని పూలు పెరట్లో పూచినా మే నెలలో పూచే ఈ అరుదైన పుష్పాల ఉంటే మాత్రం ఆ లుక్కే వేరు. ఇవి ఆఫ్రికా, సౌదీ అరేబియా, ఆంధ్ర ప్రాంతాల్లో కనిపిస్తుంటాయి. బ్లడ్ లిల్లీ, బాల్ లిల్లీ, ఫైర్ బాల్ లిల్లీ అని అనే పేర్లతో కూడా ఈ పూలను పిలుస్తుంటారు.



## ప్రాణం తీసిన ఫోటో సరదా

**ఇబ్రహీంపట్నం,విశాలభారతి:** ఫోటో సరదా ఓ యువకుడి ప్రాణాలు బలిగొంది. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువులో జారిపడి యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మంచాల మండలం ఆగపల్లి గ్రామానికి చెందిన పూజారి భరత్ చంద్ర (22) డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. తనతో పాటు ఇద్దరు స్నేహితులతో కలిసి పెద్ద చెరువు వద్దకు వెళ్ళారు. సరదాగ కాసేపు గడుపుతూ భరత్ చంద్ర తన సెల్ఫోన్ లో ఫోటోలు, వీడియోలు తీయాలని అతని స్నేహితులకు ఇచ్చాడు. ఫోటో దిగే సమయంలో అతని కాలు జారీ చెరువులో పడిపోయాడు. అతనికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు , జీఎచ్ఎంసీ , డిఆర్ఎఫ్ సిబ్బంది నీట మునిగిన భరత్ చంద్ర మృతదేహాన్ని బయటకుతీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



## విత్తన కొనుగోళ్లలో జాగ్రత్తలు వహించాలి

- డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలి
- దళారుల మాటలు నమ్మొద్దు
- బస్తాలు, సీల్ చిరిగితే తిరస్కరించాలి
- అధికారుల సూచనలు పాటించాలి
- జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి

**విశాలభారతి, ఇబ్రహీంపట్నం:** విత్తన కొనుగోళ్లలో రైతులు జాగ్రత్తలు వహించాలని జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి పేర్కొన్నారు. యాచారం మండలంలోని గడ్డమళ్ళాయ్య గూడ గ్రామంలో బుధవారం వ్యవసాయ అధికారులు రైతులతో సమావేశం అయ్యారు. రాబోవు వర్షాకాలంలో విత్తనాలు , ఎరువులు కొనే ముందు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ లైసెన్సు పొందిన అధికృత డీలరు నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. సరిగా సీల్ చేసి ఉన్న బస్తాలను ధ్రువీకరణ పత్రం(ట్యాగ్) ఉన్న వాటినే ఎంపిక చేసుకోవాలనీ తెలిపారు. బస్తాపై గడువు తేదీ, రకం పేరు, లాట్ నంబరులను గమనించాలన్నారు. కొనుగోలు బిల్లుతో పాటు నంబరు, విత్తన రకం, గడువు తేదీ పేర్కొనేలా డీలర్ సంతకంతో కూడిన రసీదు తప్పనిసరి పొందాలనీ చెప్పారు. రైతు సంతకం కూడా బిల్లుపై ఉండేలా చూసుకోవాలి. ప్రైవేటు విత్తన సంస్థలు పెద్ద ఎత్తున చేసే ప్రచా రానికి ఆకర్షితులై విత్తనాలు కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి సందీప్ , వ్యవసాయ విస్తరణ అధికారి వసంత , సంతోష్ , గడ్డ మల్లాయ గూడ మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నాయకుల కనుసన్నల్లో ఇసుక అక్రమ రవాణా

- పోలీస్ సహకారంతోనే ఇసుక మాఫియా రెచ్చిపోతుందనే ఆరోపణలు
- నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు

**మణుగూరు, విశాలభారతి:** పినపాక నియోజకవర్గం లోని మండలాలైన మణుగూరు, అశ్వాపురం, పినపాక ప్రాంతాలలో జోరుగా ఇసుక దందా కొనసాగుతోంది. భూగర్భ జలాలు అడుగంటిన సందర్భంలో జల వనరులను సంరక్షించుకోవాల్సి ఉండగా గోదావరిని ఇసుక మాఫియా చెరబడుతుందని, అడ్డగోలుగా తవ్వకాలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని పలు ఆరోపణలు వినిపిన్నాయి. దందా అంతా చోటా లీడర్ల కనుసన్నల్లో అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లతో మూడు పువ్వులు ఆరుకాయలుగా వారి వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ తరలింపునీ అడ్డుకోవాల్సిన మైనింగ్, అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పినపాక నియోజకవర్గం సరిహద్దుల్లో ఉన్న గోదావరి ఇసుకని చరబట్టిన ఇసుక మాఫియా ,మణుగూరు అశ్వాపురం పినపాక మండలాల్లో ఇసుక మాఫియా జూలు విడిచి తాండవం చేస్తుందని అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
5
గురువారం, 30.05.2024
హైదరాబాద్



# ఉపాధి కూలీలపై వివక్ష తగదు

- కత్తుల లింగస్వామి
- పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి
- వ్యవసాయ కార్మిక సంఘం

**చిట్యాల, విశాలభారతి:** ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఏపీఓ శ్రీలతకి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మెమోరాండం ను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని ఇప్పుడు నెలల తరబడి రాకపోవడం మూలంగా కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో క్రమేపి నిధులు తగ్గించడం మూలంగా పెద్ద ఎత్తున పెండింగ్ వేతనాలు పేరుక పోయాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి సిబ్బందిని పర్మనెంట్ చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడం దారుణమని వెంటనే ఉపాధి సిబ్బందిని పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు కేటాయించి కూలీలను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. పెరుగుతున్న ధరల కనుగుణంగా దినసరి కూలి 600 రూపాయలు ఇచ్చి, ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించాలని, ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుడిసె లక్ష్మీ నారాయణ, జోగు లక్ష్మయ్య, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పరపల్లి ఆరోగ్య ఆయుష్మాన్ మందిరాలు,( సబ్ సెంటర్లు) సందర్శించారు

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి**

**మహబూబాబాద్, విశాలభారతి:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి డాక్టర్ కళావతి బాయి, డోర్నకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ములకలపల్లి, మన్నెగూడెం, కురవిర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఉప్పరపల్లి ఆరోగ్య ఆయుష్మాన్ మందిరాలు,( సబ్ సెంటర్లు) సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాలలోపు నమోదు చేయాలని, సాధారణ ప్రసవాలను,ప్రోత్సహించాలని, మొదటి రెండు చెకప్ లు వైద్యాధికారితో పరీక్షలు చేయించాలని, మూడు నాలుగు చెకప్ లు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ఉన్న గైనకాలజీ డాక్టర్ చే పరీక్షలు చేయించుకోవాలని, గవర్నమెంట్ హాస్పిటల్ లో లభించే సేవల పైన ప్రజలలో అవగాహన కల్పించాలని, పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలన్నీ మన జిల్లాను ముందు వరుసలో ఉంచేలాగా కృషి చేయాలని, రానున్న వర్షాకాలంలో కీటక జనిత వ్యాధులు ముఖ్యంగా మలేరియా చికెన్ గునియా, ఫైలేరియా,డెంగు జ్వరాలు మరియు కలుషిత నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు అతిసారం, కలరా, రక్త విరేచనాలు టైఫాయిడ్ మొదలగు వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యాధి నిరోధక టీకాలు పుట్టిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ వేయించాలని, అదేవిధంగా సబ్ సెంటర్లో ఉన్న రికార్డులను పరిశీలించారు. ఎక్స్పెక్టెడ్ డేటాఫ్ డెలివరీ క్యాలెండర్లను మెయింటైన్ చేయాలని, ఐఇసి మెటీరియల్ సబ్ సెంటర్లో అవగాహన కల్పించే విధంగా పోస్టర్స్ అంటించాలని, ఆదేశించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న ఫార్మసిస్టులు టాబ్లెట్స్ డబ్బాలకు లేబులింగ్ చేయాలని, వైద్య సిబ్బంది అందరూ కూడా సమయ పాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జి డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ, వైద్యాధికారి డాక్టర్ కవిత, డాక్టర్ దుర్గాభవాని, ఎం ఎల్ హెచ్ పీ లు రచన, ఆరోగ్య కార్యకర్త, రచన, రాఘవమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి విశాల భారతి:** కల్వకుర్తి మండలం జిలేళ్ళ గ్రామానికి చెందిన పెరుమాళ్ళ కృష్ణ అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృశ్య వారి కుటుంబానికి కల్వకుర్తి మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి అధైర్య పడొద్దు అండగా ఉంటామని భరోసా కల్పించారు. మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్, ముత్యాల రమేష్, గుమ్మకొండ ఆనంద్,గుమ్మకొండా విష్ణు, గుమ్మకొండ లవ కుమార్, కొప్పుల శివ, నాప శివ సేన, గుమ్మకొండ వినయ్, గుమ్మకొండ లక్ష్మయ్య, గుమ్మ కొండా చిన్న రాములు, తదితరులు పాల్గొన్నారు.




**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జి సక్రు**

**గార్ల, విశాలభారతి:** రాజ్యం బూటకపు ఎన్కౌంటర్లు చేయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఉద్యమాన్ని అణిచివేయడం కోసం తీరమైన ప్రయత్నం చేస్తుఅందులో భాగంగానే బూటకపు ఎన్కౌంటర్ లు చేయిస్తుందని న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు అన్నారు ఈరోజు కాచినపల్లి అమరవీరులను స్మరిస్తూ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ కాచన పల్లి ఎన్కౌంటర్ జరిగి 34 ఏళ్ళు అవుతున్న ఇప్పటికీ తమ త్యాగాలు మరువలేమన్నారు. త్యాగానికి కొలమానం బలిదానం మాత్రమేనని ఆ కోవలోకి కాచన పల్లి అమరవీరులు గొందిగూడెం అమరవీరులు ముష్కి లడాయి గడ్డ రోళ్లగడ్డ అనేక మంది అమరవీరులు వస్తారని వారన్నారు. ఇటువంటి త్యాగాలతో దేశ విముక్తికి వారు కోరుతున్నారని ఈ విముక్తి కోసం జరిగే పోరులో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా విప్లవోద్యమంలో అమరులైన కాచన పల్లి అమరవీలకు జోహార్లు అర్పించారు ఈ సభలో మండల నాయకులు మట్టపల్లి వీరభద్రం, ఎం మానియా, సిద్ధ బోయిన మంగయ్య, ప్రసాద్, శ్రీను, అన్వర్ పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాల రథసారథిగా సిఐటియు ఆవిర్భవించింది

- ఘనంగా సిఐటియు ఆవిర్భావ వేడుకలు
- కార్మికులను ఏకతాటి పైకి తెచ్చి ఉద్యమాల పోరాటం
- సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు




**వనపర్తి విశాల భారతి:** మే 29న సిఐటియు 54వ ఆవిర్భావ దినోత్సవం సిఐటియు జిల్లా కార్యాలయంలో కే. సునీత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి సిఐటియు పుట్ట ఆంజనేయులు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ.... 1970 మే 30న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తా నగరంలో "ఐక్యత పోరాటం"అనే నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని తెలిపారు. స్వాతంత్ర పోరాట వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని సిఐటియు పనిచేస్తుందని చారిత్రక అవసరాన్ని బట్టి ఐక్య పోరాటాల రథసారథిగా సిఐటియు ఆవిర్భవించిందని అన్నారు. అనేక ఐక్య పోరాటాలు నిర్మించిందని, సరళీకరణ ప్రైవేటీకరణ ప్రపంచీకరణ విధానాలు 1991లో పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వచ్చాయని, ఈ విధానాలను తీవ్రంగా మొదటి నుంచి వ్యతిరేకించిన సంఘం సిఐటియు అని మిగతా సంఘాలు కలిసి రాకపోయినా నాటి నుండి 1991 నుండి నేటి వరకు 22 జాతీయ సమ్మె లు నిర్వహించిందని, కార్మిక వర్గ హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలకు నాయకత్వం వహిస్తుందని తెలిపారు. నేడు దేశంలో ఉన్న 11 కేంద్ర ట్రేడ్ యూనియన్ లను ఐక్యం చేసిందని అనేక సమ్మెలో కలిసి పోరాడిందని తెలిపారు. నేడు బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ విధానాలు వేగం పుంజుకున్నాయని , ప్రభుత్వ రంగ సంస్థలను నేషనల్ మానిటైజేషన్ పైపులైను పేరుతో ఆరు లక్షల కోట్ల రూపాయలకు కారు చౌకగా మోడీ అనుయాయులకు అప్పగిస్తుందని విమర్శించారు. నేడు సెక్యులర్ రాజ్యాంగం గా ఉన్న లౌకిక రాజ్యాంగంలో ఈ భారత దేశంలో మతోన్మాదాన్ని పెంచి మతాన్ని ఓట్లకు ఉపయోగించుకుంటున్న నరేంద్ర మోడీ విధానాలను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకొని మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నారాయణమ్మ, నందిమల్ల రాములు, బి కవిత, లింగం శెట్టి ,సాయిబాబు, బుచ్చమ్మ, గిరిజ గంధం మదన్, మద్దిలేటి, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు భవన నిర్మాణ కార్మికులు, హాస్పిటల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచారం ఇవ్వండి.. బహుమతి పొందండి

**గ్రామాల్లో పోస్టర్లు ఏర్పాటు చేసిన ఎస్ఐ వెంకటప్పయ్య**



**పినపాక, విశాలభారతి :** మావోయిస్టుల సమాచారం ఇస్తే బహుమతి అందజేయనున్నట్లు ఈ బయ్యారం ఎస్సై వెంకటప్పయ్య తెలిపారు. మావోయిస్టులపై ప్రకటించిన రివార్డులు ఉన్న వివరాలతో కూడిన ఫ్లెక్సీలను జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పినపాక మండలంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో, బస్ స్టేషన్లలో , రద్దీ ప్రాంతాల్లో పోలీసులు ఏర్పాటు చేశారు. ' సమాచారం మాకు బహుమతి మీకు ' అనే శీర్షిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. సంఘ విద్రోహశక్తుల వివరాలను సమీపంలోని పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ తో రైతులకు అధిక లాభాలు

**అశ్వారావుపేట డివిజినల్ మేనేజర్ ఆకుల బాల కృష్ణ**

**పినపాక, విశాలభారతి:** ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల రైతులు అధిక లాభాలు పొందవచ్చని అశ్వారావుపేట డివిజినల్ మేనేజర్ ఆకుల బాల కృష్ణ రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం జానంపేట గ్రామంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న తోటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు . ఆయిల్ పామ్ తోటలలో మొదట 36 నెలల వరకు వచ్చే గెలలను తీసివేయడం ద్వారా చెట్టు బలంగా తయారవతుందని,లేత తోటలలో వచ్చే కొమ్మ పురుగు నివారణకు ఫి రామోనే ట్రాప్ వాడాలని సూచించారు. విపరీతంగా నీరు పెట్టవద్దని మొక్కల వేర్లకు గాలి కూడా అవసరం అని తెలిపారు. పామ్ ఆయిల్ గెలల రవాణా కు రైతులు భయపడాల్సిన అవసరం లేదని అండగా ఉంటామని మరింత మంది రైతులు పామ్ ఆయిల్ సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మణుగూరు ఏడీఏ తాతరావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ వేర్లు పైపై నే ఉంటాయని 3 సంవత్సరాల వయసు తరవాత తోటలో అంతర పంట సాగు కోసం నేలను దున్నవద్దని అలా చేస్తే మొక్కలు దెబ్బ తింటాయని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో జనంపేట ఏఈవో కేశవరావు, పామ్ ఆయిల్ ఫీల్డ్ ఆఫీసర్స్ ఫణి కుమార్, రాజేష్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసు నమోదు

మరిపెడ, విశాలభారతి: మతిస్థిమితం లేని మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన వ్యక్తి పై ఫోక్సో కేసు నమోదయినట్లు మరిపెడ ఎస్సై తాహెర్ బాబా బుధవారం తెలిపారు. బాధిత బాలిక బంధువుల ఫిర్యాదు మేరకు మండలంలోని తండ ధర్మారం శివారు లచ్చితండాకు చెందిన గోపి అనే వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదుచేసి విచారణ చేపట్టినట్టు పేర్కొన్నారు.




# రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి
- అఖిల భారత రైతుకులి సంఘం ఏఐకేఎంఎస్ కార్యవర్గం డిమాండ్

**మహబూబాబాద్, విశాలభారతి:** కేంద్ర ప్రభుత్వం దశాబ్ది కాలంలో ఎరువులు, విత్తనాలు పురుగు మందులు 40 శాతం సబ్సిడీ ఇచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందని కార్పోరేట్ శక్తులను ఊడిగం చేసి వ్యవసాయ రంగాన్ని నాశనం చేశారని అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రులు అన్నారు. బుధవారం సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ అమరుడు బట్టు అంజయ్య స్మారక భవన్ మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా నాయకులు చింతా వెంకన్న అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వీరు ప్రసంగిస్తూ ప్రభుత్వాలు సబ్సిడీలను రద్దుచేసి వ్యవసాయాన్ని నుంచి దూరం చేసిందని మరోవైపు కిందటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు సర్వరోగ నివారిలా చూపిస్తూ దగా చేసిందని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని అలాగే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి ధాన్యంపై 500 బోనస్ ఇవ్వాలని రైతులు పండించిన పంటలపై గిట్టు గిట్టుబాటు గిట్టుబాటు ధరలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే రైతులకు అవసరమైన పరికరాలను సబ్సిడీపై అందించాలని ఈ మధ్య కాలంలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కై జూన్ 1 నుండి పదో తారీకు వరకు మండల కేంద్రాలలో ముందు ధర్నా తహసిల్దార్లకు వినతి పత్రాలు సమర్పించాలని జూన్ 10న జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించాలని వారు కోరారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు ఉడుగుల లింగన్న, తోకల వెంకన్న, టి సమ్మన్న, చిర్ర యాకన్న, ఎన్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు



**సూర్యాపేట, విశాలభారతి:** అనుమతులు లేకుండా నిబంధనలు పాటించకుండా ప్రజారోగ్యానికి నష్టం కలిగించే మెడికల్ క్లినిక్లపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, లీగల్ అండ్ ఆంటీ క్వకరి మెంబర్ డాక్టర్ ఎం.శేషు మాధవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పలు మెడికల్ క్లినిక్ లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి విద్యార్హతలు లేకుండా ఫస్ట్ ఏయిడ్ సెంటర్లను మెడికల్ క్లినిక్లుగా మార్చి ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మోతాదుకు మించి యాంటీబయటిక్స్, స్టెరాయిడ్స్ ఇస్తున్నట్లు తెలుస్తుందన్నారు.దీంతో ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడడంతో కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ క్లినికులు నిర్వహించే వారిపై 34, 54 ఎన్.ఎం.సి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు లక్ష నుంచి 5 లక్షల వరకు జరిమానా, సంవత్సరం పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ప్రజలు సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలలో కానీ,ఎంబిబిఎస్ చదివిన వైద్యుల వద్ద కానీ చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి.నరేష్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



**పాలకుర్తి, విశాభారతి:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తన భర్త రాజా రామ్ మోహన్ రెడ్డి, తన అత్త, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డితో కలిసి బుధవారం వరంగల్ లోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అమ్మవారికి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పాలనలో రైతులు, యువకులు, మహిళలు, కార్మికులు, విద్యార్థులు, ఇలా ప్రతి ఒక్క వర్గం ఆయురారోగ్యాలతో ఉండి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# నాసిరకం పత్తి విత్తనాలు కొని రైతులు మోసపోవద్దు

- నాణ్యమైన పత్తి విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



**వనపర్తి విశాల భారతి:** నాసిరకం విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ ఓ ప్రకటనలో తెలిపారు. నాసిరకం విత్తనాలు అనగా విత్తనాల ప్యాకెట్ పై లేబుల్ లేకుండా, ప్యాకింగ్ చేయని విత్తనాలను నాసిరకం విత్తనాలు అంటారని.. వాటిని ఎవరు అమ్మిన రైతులు కొనవద్దని ఎవరైనా అమ్మినట్లయితే అట్టి విషయాన్ని వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. నాసిరకం విత్తనాలను అరికట్టడానికి ఇప్పటికే డీలర్ షాప్ లను తనిఖీ చేయడానికి స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని పత్తి రైతులకు 10వేల నాణ్యమైన పత్తి విత్తనాల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని ప్రకటించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచన మేరకు విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని తెలియజేశారు. జిల్లాలో ప్రస్తుతం 19వేల టన్నుల యూరియా, 1226 టన్నుల డి.ఏ.పి, 254 టన్నుల పొటాష్, 335 టన్నులు సుపర్ ఫాస్పెట్, 5697 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.




# మండల సర్వసభ్య సమావేశం

**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. వేసవికాలన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, తాసిల్దార్ ఆనంద్ కుమార్, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవన నిర్మాణానికి మోక్షం ఎప్పుడు ?

**నూతన భవనం నిర్మించాలని ప్రభుత్వానికి విన్నపం**

**చట్ల సమ్మయ్య**



**చిగురుమామిడి, విశాల భారతి:** చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని మహిళలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాదయాత్ర చేసి ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఘనత కలిగిన చైతన్యవంతమైన గ్రామాల్లో మహిళా సమైక్య సొంతభవనము లేకపోవడం చాలా బాధాకరం అని యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చట్ల సమ్మయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వంద స్వశక్తి సంఘాలు 4 గ్రామాక్య సంఘాలు కలిగిన గ్రామంలో గత ప్రభుత్వం వారి బాధలు కనీసం పట్టించుకోలేని పరిస్థితి ఏర్పడింది. నిధులు కేటాయించినప్పటికీ కూడా భవనము నిర్మించలేకపోవడం వారు చేసిన నిర్లక్ష్యం. దానివలన మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తప్పనిసరిగా వారికి సొంతభవన్ ఏర్పాటుచేసి మహిళా సంఘాలకు అండ దండగా ఉండాలని వారి సంక్షేము కోసం ప్రభుత్వము అన్ని రకాలుగా కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మీడియా ద్వారా వారికి వినిపిస్తున్నాం అని యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చట్ల సమ్మయ్య కోరారు.

## పది సప్లిమెంటరీ పరీక్షలను సక్రమంగా నిర్వర్తించాలి



**వనపర్తి విశాల భారతి :** పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3 నుండి ప్రారంభమయ్యే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రత, బందోబస్తు ఏర్పాట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర ఏర్పాట్లు పక్కగా ఉండాలన్నారు. పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు 964 మంది విద్యార్థులు హాజరు కేవలం వన్ సమయానికి కానున్నందున వనపర్తి లో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్టిసి బస్సులు సమయానికి నడపాలని సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మౌలిక వసతుల తో పాటు ప్రథమ చికిత్స కిట్ల తో ఏ ఎన్.యం., ఆశా వర్కర్లను నియమించాలని వైద్య అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరుగనున్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేయాలని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచె విధంగా చూడాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో సి.సి టి.వి కెమెరాలు ఉండేవిధంగా చూడాలని తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ ప్రత్యక్షంగా హాజరు కాగా అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఇతర శాఖల అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అదుపులో అల్ప్రా జోలం ప్రధాన వ్యాపారి

**గాంధారిలో మంగళవారం అర్ధరాత్రి పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్**



**ఆర్మూర్,విశాల భారతి:** నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు కల్తి కల్లులో వినియోగించే మత్తు పదార్థాలను రవాణా చేసే వ్యక్తిని అలాగే పిన్ తో పాటు మరో వ్యక్తిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు. దాదాపు దశాబ్ద కాలం తర్వాత ఉమ్మడి జిల్లాలో కల్లు డిపోలకు అల్ప్రాజోలం రవాణా చేస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన ప్రధాన సూత్రధారి , గాంధారి మండల కేంద్రానికి చెందిన వ్యక్తికి అరకిలోకు పైగా ఉన్న నిషేధిత ఆల్ప్రా జోలం అందిస్తుండగా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రామారెడ్డి మండలం కేంద్రానికి చెందిన ప్రధాన సూత్రధారి దాదాపు రెండు దశాబ్దాల కాలంగా ఉమ్మడి జిల్లాలో కల్లు డిపోలకు కృత్రిమ రసాయన కళ్ళు తయారీలో వినియోగించే క్లోరోఫామ్, డైజోపాంతోపాటు ఆల్ప జౌలం సరఫరా చేస్తున్నట్టు తెలిసింది. ఉమ్మడి రాష్ట్రంలో నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అబ్బాస్ ఆలీ హయాంలోని ఒకసారి రామారెడ్డికి చెందిన పేరు మోసిన స్మగ్లర్ పట్టుబడ్డట్టు రికార్డు చెబుతున్నాయి. తన వ్యాపారాన్ని ఉమ్మడి జిల్లాతో పాటు పొరుగు జిల్లాలకు విస్తరించి హైదరాబాద్ వరకు వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించినట్టు తెలిసింది. పార్టీలకతీతంగా కల్లు సొసైటీలో ఉన్న రాజకీయ నాయకులు కల్లు డిపోలపై దాడులు జరగకుండా ప్రధాన సూత్రధారులు దొరక్కుండా మత్తు కల్లును తయారు చేస్తున్నారు. పట్టుబడ్డ మత్తు పదార్థాల రవాణా సూత్రధారికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి చెందిన ఒక మాజీ ప్రజా ప్రతినిధి బంధువు కాగా, రెంజల్ మండలంలో కల్లు డిపో నిర్వహిస్తున్న మాజీ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ దగ్గర బంధువు అని తెలిసింది. ఉమ్మడి జిల్లాలో కల్తికల్లు మాఫియాను శాసిస్తున్న రాజకీయ నాయకులు మంగళవారం రాత్రి నుంచి ప్రధాన సూత్రధారుని తప్పించే పనిలో పడ్డారు.



## పిచ్చి మొక్కలను తొలగించాలి

**మున్సిపల్ కమీషనర్ కి సింగరేణి జనరల్ మేనేజర్ కి వినతి పత్రం అందజేత**

**మణుగూరు, విశాలభారతి :** మున్సిపాలిటీ పరిధిలోని స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న సైడ్ డ్రైనేజీ మరియు పాత ఆంధ్ర బ్యాంకు పక్కనే ఉన్న సైడ్ డ్రైనేజీ లో ఉన్న చెత్తను రానున్న వర్షాల దృష్ట్యా తొలగించాలని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి కోరారు. ఈ మేరకు బుధవారం మున్సిపాలిటీ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో భగత్ సింగ్ నగర్, సుందరయ్య నగర్, బాలాజీ నగర్ మొదలైన వార్డు లో ఉన్న ఇల్లులు నీటిలో మునిగే అవకాశం ఉందని, గతంలో 2020 సంవత్సరం ఇదే విధంగా నీట మునిగే ప్రజలు ఇబ్బంది పడ్డారు అని అన్నారు. ప్రజా సమస్యలు పై ఏ దరఖాస్తు ఇచ్చిన పట్టించుకోవడం లేదు గతం లో ఫుట్ పాత్ ఆక్రమించి పాదచారులకు రోడ్డుపై నడిచే పరిస్థితి లేదని వారన్నారు. తమరికి వినతిపత్రం అందజేసిన ఉపయోగం లేకుండా పోయిందనీ కమిషనర్ సింగరేణి అధికారులు తక్షణమే స్పందించి సైడ్ డ్రైనేజీ పూడిక తీసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## హరి ఐ కేర్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్

**చిట్యాల, విశాలభారతి:** వట్టిమర్తి గ్రామానికి చెందిన సాగర్ల హరిప్రసాద్ చిట్యాల పట్టణ కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన హరి ఐ కేర్ ఆధ్వర్యంలో వట్టిమర్తి గ్రామానికి చెందిన 10మంది మహిళలకి లు సికింద్రాబాద్ లోని పుష్పగిరి ఐ ఇన్స్టిట్యూట్ లో ఉచితంగా కంటి ఆపరేషన్ లని చేయించాడు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు హరిప్రసాద్ నీ గ్రామస్థులు అభినందించారు.



## కలకలం రేపుతున్న క్షుద్రపూజలు

**అనంతగిరి, విశాలభారతి:** అమీనాబాద్ లోని ఓ ఇంట్లో గుప్త నిధుల కోసం క్షుద్ర పూజలు చేస్తున్న వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. గ్రామానికి చెందిన పద్మ అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇంట్లో పూజలు చేస్తే ఆరోగ్య సమస్యలు పోవడంతో పాటు గుప్త నిధులు లభిస్తాయని మాయ మాటలతో నమ్మబలికారు. సదురు మహిళ ఒప్పుకోవడంతో రాత్రి పాడుబడిన ఇంట్లో పెద్ద గొయ్యిని తవ్వి అందులో బొమ్మను ఉంచి పూజలు నిర్వహించారు. ఇంట్లో నుంచి పెద్ద శబ్దాలు వస్తుండటంతో స్థానికులు అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. దాడులు నిర్వహించిన పోలీసులు పూజలను అడ్డుకుని పద్మతో సహా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. పూజల్లో ఓ మైనర్ బాలిక కూడా పాల్గొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనతో చుట్టుపక్కల స్థానికులు భయాందోళనకు గురయ్యారు.



## పాఠశాలల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మహాబూబాబాద్, విశాలభారతి:** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మహాబూబాబాద్ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలైన వీరారం తండా, గుండ్లబండా తండా, శ్రీరామ్ తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా సందర్శించారు.అమ్మా ఆదర్శ కమిటీల ద్వారా ఎంపిక అయిన ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనులు నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ ప్రశాంత్ మున్సిపల్ ఏఈ సురేష్ లు ఉన్నారు.



- **బడిబాట కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి విశాల భారతి:** జూన్ 3 నుండి 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమం ద్వారా అత్యధిక విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఐ.డి ఓ.సి కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాటశాల, మన ఊరు మనబడి కింద చేపడుతున్న మరమ్మతు పనులు, ఏకరూప దుస్తులు, పుస్తకాల పంపిణీ, బడిబాట కార్యక్రమం పై విద్యాశాఖ అధికారులతో పాటు ఇంజనీరింగ్, జడ్పి సి. ఈ. ఒ, ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 3 నుండి బడిబాట కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతున్నందున విద్యార్థుల నమోదు భారీగా జరగాలని ఆదేశించారు. పాఠశాలలు ప్రారంభం అయ్యే నాటికి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పూర్తి చేయడంతో పాటు బడిబాట కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అత్యధికంగా చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, డి.ఆర్డీఓ నాగేంద్ర, డి. ఈ లు, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ సూర్యాపేట పేరుమీద ఫేక్ ఫేస్ బుక్

**జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**




**సూర్యాపేట, విశాలభారతి:** ఫేస్ బుక్ నుండి ఎవరైనా నంబర్ అడిగిన డబ్బులు అడిగిన ఇవ్వవద్దు అని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ పి సూర్యాపేట ఫేస్బుక్ ప్రొఫైల్ ను పోలిన రెండు నకిలీ ఫేస్బుక్ ప్రొఫైల్స్ ను సైబర్ నేరగాళ్లు క్రియేట్ చేసినారని, వాటి నుండి వచ్చే మెసేజ్ లకు, రిక్వెస్ట్ లకు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు, డబ్బులు పంపించవద్దు అని ఎస్పి విజ్ఞప్తి చేసినారు. కేసు నమోదు చేసి ఫేక్ ప్రొఫైల్స్ క్రియేట్ చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని ఎస్పి తెలిపారు.

## జర్నలిస్టులను గుర్తించాలి

**స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి**



**సూర్యాపేట, విశాలభారతి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి బుధవారం విడుదల చేసిన ఒక ప్రత్యేక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలను ప్రపంచ నలు మూలలకు తెలిసేలా చేసింది జర్నలిస్టులు మాత్రమే అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు వ్యాపారస్తులు కవులు కళాకారులు రచయితలు ఇలా సబ్బండ వర్గాల వారు చేసిన ఉద్యమాలను చూసి నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించడం దాని వెనుక ముమ్మాటికి జర్నలిస్టుల పాత్ర మాటలకు అందనిది అన్నారు. రాష్ట్రంలో అన్ని జర్నలిస్టు సంఘాల వారు ప్రత్యక్ష పరోక్ష ఉద్యమాలలో పాల్గొని రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారకులు అయిన సంగతి ప్రస్తుత ప్రభుత్వాలు ప్రభుత్వాలు మర్చిపోవద్దు అని యాదగిరి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలైనా రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో పాల్గొన్న జర్నలిస్టుల బతుకులు మాత్రం ఏమీ మారలేదు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ తెలిపారు. ఇందుకోసం జర్నలిస్టులు అందరూ సంఘాలకు అతీతంగా సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు.




## నిరుపేద మహిళలకి ఆర్థికసాయం

**చిట్యాల, విశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డుకి చెందిన మంగమ్మ అనే నిరుపేద మహిళలకి ఎమ్మెల్యే వేముల వీరేశం రూ 10వేలని పంపించడం జరిగింది. ఆ డబ్బులను జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,మాజీ ఎంపీటీసీ ఎద్దుల పూరి కృష్ణలు మహిళలకి అందజేసి బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జడల పూలమ్మ, కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, వనమా వెంకటేశ్వర్లు,ఏర్పుల పరమేష్, శేఖర్, జీట్టా బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుడికి దక్కని న్యాయం

- **భూ బాధితుడు పోడియం లక్ష్మయ్య**
- **ఆదివాసి సేన రాష్ట్ర నాయకులు వజ్జా జ్యోతి బసు**

**అశ్వాపురం, విశాలభారతి :** గిరిజనులకు కోర్టు వారు పోలీసు ప్రొటెక్షన్ కల్పించని ఉత్తర్వులు ఉన్నప్పటికీ గిరిజనులకు కల్పించకపోగా, గిరిజనేతరులకు వత్తాసు పలుకుతూ గిరిజనులను రేపు రండి, ఎల్లుండి రండి అని నాన్చే ధోరణి అవలంబిస్తూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న న్యాయం జరగడం లేదని భూ బాధితుడు పోడియం లక్ష్మయ్య, మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆరోపించారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని అశ్వాపురం రెవెన్యూ గ్రామ పరిధిలో పొడియం లక్ష్మయ్య అను గిరిజనులకు చెందిన సర్వే నం. 400/ఇ8 నందు 0.22 గుంటల భూమికి, గిరిజనేతరులు అడ్డుపడుతున్నారని మొబైల్ కోర్టు భద్రాచలం వారు గిరిజనులకు అనుకూలంగా ఇంజెక్షన్ ఆర్డర్ ఇచ్చి ఉన్నారు. దానితో పాటు గిరిజనులు స్వేచ్ఛగా భూమిని అనుభవిచడానికి అడ్డంకులు సృష్టించకుండా పోలీసు ప్రొటెక్షన్ ఉత్తర్వులు కూడా ఇచ్చారు. ఇదే విషయం స్థానిక పోలీస్ వారిని కోర్టు ఉత్తర్వుల ద్వారా పోలీసు ప్రొటెక్షన్ కల్పించమని దరఖాస్తు ద్వారా కోరగా, అడ్డుపడుతున్న గిరిజనేతరులకు ఎటువంటి ఉత్తర్వులు లేకపోయిన కానీ , వారికి వత్తాసు పలికేలా స్థానిక పోలీసులు వ్యవహరిస్తున్నారని, గిరిజనేతరుల మీద, మరియు పోలీసు అధికారుల మీద అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బాధితులు మరియు వారు కుటుంబ సభ్యులు తెలిపారు.




## కొండగట్టుకు హనుమాన్ భక్తుల పాదయాత్ర

**సైదాపూర్, విశాల భారతి:** సైదాపూర్ మండలంలోని గర్రెపల్లి సోమారం వీరగోని శేఖర్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష భక్తులు తమ ఇష్ట దైవం కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధికి బుధవారం కాలినడకన ప్రయాణం ప్రారంభించారు. పాదయాత్రకు ప్రత్యేక పూజలు చేసిన స్వాములు శేఖర్, వెంకటేష్, వినోద్, కుమార్,వంశీ,కుమార్ ఏడుగురు హనుమాన్ దీక్ష స్వాములు పాదయాత్రలో పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily





# గోల్డెన్ మిల్కీ బ్యూటీ అదుర్స్

మిల్కీ బ్యూటీ తమన్నా ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా రెండు దశాబ్దాలు అవ్వబోతుంది. అయినా కూడా ఆమె అందం ఏమాత్రం తగ్గలేదు, పై పెచ్చు ఈ మధ్య కాలంలో మిల్కీ బ్యూటీ మరింత అందంగా తయారు అయ్యింది అంటూ ఆమె ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. తమన్నా తాజా ఫోటో షూట్ కూడా అదే విషయాన్ని చెప్పకనే చెబుతోంది. విభిన్నమైన ఔట్ ఫిట్ లో గోల్డ్ కలర్ సింబల్స్ తో డిజైనర్ వేర్ ను ధరించిన మిల్కీ బ్యూటీ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. మిల్కీ బ్యూటీ గోల్డెన్ బ్యూటీ అయ్యిందే అన్నట్లుగా నెటిజన్స్ ఈ ఫోటోలను తెగ షేర్ చేస్తున్నారు. క్లీవేజ్ షో అందంతో పాటు నడుము అందాలను చూపించడం ద్వారా మిల్కీ బ్యూటీ ఇంకా తాను కొత్త ముద్దుగుమ్మలకు పోటీ ఇవ్వగలను అన్నట్లుగా ఈ ఫోటోలతో చెప్పకనే చెబుతోంది. ఈ మధ్య కాలంలో వరుసగా సినిమాలు చేస్తున్న మిల్కీ బ్యూటీ మరో పదేళ్ల పాటు వరుస సినిమాలు చేస్తానంటోంది. కేవలం సినిమాల్లో హీరోయిన్ గా మాత్రమే కాకుండా ఐటెం సాంగ్స్ చేయడంతో పాటు వెబ్ సిరీస్ లు చేస్తూ అప్పడప్పుడు మ్యూజిక్ ఆల్బమ్స్ లో కూడా నటిస్తుంది. ఏదో ఒక ఆఫర్ ను దక్కించుకుంటూ సుదీర్ఘ కాలంగా బిజీగా ఉంటున్న మిల్కీ బ్యూటీ సోషల్ మీడియాలో ఎప్పుడూ అందంగా కనిపిస్తూనే ఉంటుంది. తాజా ఫోటోలను నెటిజన్స్ తెగ లైక్ చేస్తూ షేర్ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో మిల్కీ బ్యూటీ మరింత అందంగా కనిపిస్తున్నారు అంటూ ఈ ఫోటోలకు కామెంట్స్ చేస్తూ ఉన్నారు. మిల్కీ బ్యూటీ సీనియర్ స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా పేరు దక్కించుకుంది.



# 'పుష్ప 2: ది రూల్' నుంచి కపుల్ సాంగ్..

'పుష్ప.. పుష్పరాజ్.. నీయవ్వ తగ్గేదే లే' అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గడ్డం కింద చెయ్యి పెట్టి అడ్డంగా తిప్పితే.. వరల్డ్ షేకయింది. 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్' అంటే స్టార్స్ అందరూ ఫైర్ లెక్క ఫీలయ్యారు..ఇలా ఒక్కటేమిటి పుష్ప రాజ్‌గా అల్లు అర్జున్, ఆ పుష్పరాజ్‌ని క్రియేట్ చేసిన క్రియేటర్‌గా సుకుమార్ ఒక హిస్టరీనే క్రియేట్ చేశారు. ఇప్పుడు ఆ 'పుష్ప'కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2: ది రూల్'పై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయంటే.. 'పుష్ప' ఎలా ప్రేక్షక హృదయాలను దోచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోన్న 'పుష్ప 2: ది రూల్' సినిమాకు సంబంధించి ప్రమోషన్స్ మొదలయ్యాయి. ఇప్పటికే విడుదలైన 'గ్లింప్స్, టీజర్, పుష్ప పుష్ప సాంగ్' యూట్యూబ్‌లో ఆల్ టైమ్ రికార్డులను నెలకొల్పగా.. ఇప్పుడు మరో ట్రీట్ ఇచ్చారు మేకర్స్. 'పుష్ప 2: ది రూల్' నుంచి కపుల్ సాంగ్ 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామీ' లిరికల్ సాంగ్‌ను మేకర్స్ వదిలారు. ఈ పాటకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన చిన్న ప్రోమో ఎలా వైరల్ అయిందో తెలిసిందే. మేకింగ్ విజువల్స్‌తో వచ్చిన ఈ కపుల్ సాంగ్.. 'నా సామి' పాటను బీట్ చేసేలా రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేశారు. అంతకుమించి అనేలా ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. వీడు మొరటోడు... అని వాళ్లు వీళ్లు.. ఎన్నెన్ని అన్న ... పసిపిల్లవాడు నా వాడు.. వంటి అద్భుతమైన సాహిత్యంతో వచ్చిన ఈ పాటను 5 భాషల్లోనూ ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ పాడటం మరో విశేషం. ఈ పాట మేకింగ్ విజువల్స్ చూస్తుంటే.. ఐ ఫీస్ట్ అన్నట్లుగా ఉంది. అల్లు అర్జున్, రష్మికా మందన్నా మరోసారి తమ డ్యాన్స్‌తో దుమ్మురేపారనేది అర్థమవుతోంది. ఈ పాటతో 'పుష్ప 2: ది రూల్'పై క్రేజ్ డబులైంది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇక 'పుష్ప ది రైజ్' చిత్రంలో తన నటనతో మొట్టమొదటిసారిగా తెలుగు కథానాయకుడు జాతీయ ఉత్తమ నటుడిగా అవార్డు తీసుకోవడం, అలాగే మొట్టమొదటిసారిగా దుబాయ్ మ్యాడమ్ టుసార్ట్స్‌లో దక్షిణ భారతదేశ నటుడి స్టాట్యూని, గ్యాలరీని ఏర్పాటు చేయటం తెలుగు వారందరికీ గర్వకారణం. ఇలాంటి ప్రత్యేకతలు 'పుష్ప' చిత్రంతోనే సంతరించుకున్నాయి. ఇక త్వరలో 'పుష్ప 2: ది రూల్'తో మరోసారి ప్రపంచంలోని సినిమా అభిమానులంతా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటవిశ్వరూపాన్ని చూడబోతున్నారు. 90 సంవత్సరాల తెలుగు సినిమా చరిత్రలో మొదటిసారి తెలుగు నటుడి నటన చూసేందుకు ప్రపంచ దేశాలన్నీ ఎదురుచూస్తున్నాయంటే.. 'పుష్ప' ఇంపాక్ట్ ఏంటో అర్థం చేసుకోవచ్చు.

# 'భారతీయుడు 2' నుంచి లవ్ మెలోడీ సాంగ్



జూలై 12న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదలవుతున్న 'భారతీయుడు 2' చిత్రం యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ' భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జూలై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ అవుతుంది. జూన్ 1న చెన్నైలో సినీ ప్రముఖులు సమక్షంలో ఆడియో వేడుకను ఘనంగా నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. 1996లో కమల్ మాసన్, శంకర్ కాంబినేషన్ విడుదలై బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన 'భారతీయుడు' చిత్రానికి సీక్వెల్‌గా ' భారతీయుడు 2' రూపొందుతోంది. అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆతృతతో ఎదురు చూస్తోన్న ఈ మూవీ ప్రమోషన్స్‌లో వేగం పుంజుకున్నాయి. అందులో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన ఇండియన్ 2 ఇంట్రో వీడియోతో పాటు రీసెంట్‌గా రిలీజ్ చేసిన 'శౌర..' అనే పాటలకు సూపర్బ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో బుధవారం మేకర్స్ 'చెంగల్వ చేయందేనా..' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. అనిరుధ్ రవిచందర్ సంగీత సారథ్యంలో రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను అబ్బి, శ్రుతికా సముద్రాల పాడారు. 'భారతీయుడు 2' మూవీ తెలుగు థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్మెంట్స్ ఎల్ఎల్‌పి, సీడెడ్ హక్కులను శ్రీలక్ష్మి మూవీస్ సంస్థలు దక్కించుకున్నాయి. సోనీ మ్యూజిక్ ద్వారా 'భారతీయుడు 2' పాటలు మార్కెట్లోకి విడుదలవుతున్నాయి.

# 31న భజే వాయు వేగం గ్రాండ్ రిలీజ్



ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా "భజే వాయు వేగం". ఐశ్వర్య మీనన్ హీరోయిన్ గా నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నాడు. ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ కథతో దర్శకుడు ప్రశాంత్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అజయ్ కుమార్ రాజు.పి. కో ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ నెల 31న "భజే వాయు వేగం" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేస్తోంది. తాజాగా "భజే వాయు వేగం" సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు సెన్సార్ యు.ఎ. సర్టిఫికేట్ జారీచేసింది.



# బుల్గారీ.. నగలమారి!

సినీ ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేని పేరు ప్రియాంక చోప్రా. బాలీవుడ్‌లో స్టార్ హాలీవుడ్‌లోనూ పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. తనదైన స్టైల్ డ్రెస్సింగ్‌తో బీటౌన్‌లో ఎప్పుడూ హాట్ టాపిక్‌గా నిలిచే ప్రియాంక.. తాజాగా ఓ ఈవెంట్లో మెరిసి మరోసారి వార్తల్లో నిలిచింది. అత్యంత ఖరీదైన నెక్లెస్ ధరించిన ప్రియాంక ఆ ఈవెంట్‌కే స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. రోమ్‌లో జరిగిన బుల్గారీ 140వ వార్షికోత్సవానికి హాజరైన ముద్దుగుమ్మ బ్రాండ్ క్లాసీ ఆభరణాలను ధరించింది. ఇప్పుడు ఆమె వజ్రాల కంఠాభరణం గురించి చర్చోపచర్చలు సాగుతున్నాయి. మొత్తం 200 క్యారెట్ల వజ్రాలతో తీర్చిదిద్దిన ఈ వజ్రాల నెక్లెస్ ధర దాదాపు రూ.358 కోట్లని తెలిసి అందరూ అవాక్కవుతున్నారు. ఆ నెక్లెస్ చేయడానికి దాదాపు 2,800 గంటల సమయం పట్టినట్లు తయారీదారులు చెబుతున్నారు. మొత్తంగా అత్యంత ఖరీదైన వజ్రాల ఆభరణంతో తళుకులీనిన ప్రియాంక సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతున్నది.

# గం..గం..గణేశాతో అన్ని వర్గాల ఆడియెన్స్ ఎంటర్ టైన్ అవుతారు - : హీరో ఆనంద్ దేవరకొండ



ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ "గం..గం..గణేశా". ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్ గా కనిపించనున్నారు. ఈ సినిమాను హైలైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. "గం..గం..గణేశా" ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. తాజా ఇంటర్వ్యూలో సినిమా హైలైట్స్ తెలిపారు హీరో ఆనంద్ దేవరకొండ మిడిల్ క్లాస్ మెలోడీస్ తర్వాత లాక్ డౌన్ పడింది. ఆ లాక్ డౌన్ ఎన్ని రోజులు ఉంటుందో తెలియదు. అసలు అది పూర్తిగా వెళ్లిపోతుందో లేదో కూడా అర్థం కాలేదు. అలాంటి టైమ్ లో నా నెక్ట్ మూవీ ఎలా ప్లాన్ చేసుకోవాలి అనే ఆలోచన మొదలైంది. బేబి కథతో పాటు "గం..గం..గణేశా" స్క్రిప్ట్ కూడా నా దగ్గరకు వచ్చింది. దర్శకుడు ఉదయ్ శెట్టి పంపిన స్క్రిప్ట్ సినాప్సిస్ లో అత్యాశ, భయం, కుట్ర అనే మూడు పదాలు నన్ను అట్రాక్ట్ చేశాయి. ఈ లైన్ ఎగ్జైట్ చేసింది. యూనిక్ గా అనిపించింది. ఎందుకంటే నాకు స్వామి రారా వంటి క్రైమ్ కామెడీస్ చూడటం ఇష్టం. ఆ సినిమా చూసినప్పుడు మన తెలుగులో ఇలాంటివి ఇంకా మరికొన్ని సినిమాలు చేయొచ్చు కదా అనిపించేది. "గం..గం..గణేశా" ఒప్పుకున్న తర్వాత షూటింగ్ డిలే అయ్యింది. నేను బేబి మూవీ కోసం ఆ క్యారెక్టర్ మేకోవర్ లో ఉండిపోయాను. అందులో నుంచి బయటకు వచ్చేందుకు కొన్ని నెలల టైమ్ పట్టింది. కోవిడ్ సెకండ్ వేవ్, ఫిల్మ్ యూనియన్ స్ట్రైక్స్ జరగడం..ఇలాంటి వాటి వల్ల డిలేస్ అవుతూ వచ్చాయి. సెకండాఫ్ లో వినాయకుడి మండపం నేపథ్యంలో సీన్స్ ఉంటాయి. వాటికోసం ఒక సెట్ వేశాం. భారీ వర్షాలకు ఆ సెట్ పడిపోయింది. మళ్లీ ఆ సెట్ ను పునర్నిర్మించి షూటింగ్ చేశాం. దానికి కొంత టైమ్ పట్టింది. ఇటీవల ఫ్యామిలీ, యూత్ ఆడియెన్స్ కోసం "గం..గం..గణేశా" స్పెషల్ షోస్ వేశాం. వాళ్లు సినిమా చూస్తున్నంత సేపు ఎంటర్ టైన్ అవుతూ ఎంజాయ్ చేశారు. వాళ్ల రెస్పాన్స్ చూసి మాకు మరింత కాన్ఫిడెన్స్ వచ్చింది. వందలసార్లు మేము షూటింగ్ ఫుటేజ్ చూస్తుంటాం అయినా కొత్తగానే అనిపించేది. సాధారణంగా ఈ యాక్షన్ కామెడీస్ థియేటర్ లో చూస్తేనే ఎంజాయ్ చేయగలరు. ఓటీటీలో ఆ కిక్ రాదు.



# 'దచ్చన్న దారిలో త్యాగాల పాట' ఆవిష్కరణ

నేర్నాల క్రియేషన్స్ బ్యానర్‌లో తెలంగాణను సాధించుకుని పదేళ్లు కావొస్తున్న సందర్భంగా దచ్చన్న దారిలో త్యాగాల పాటల చిత్రీకరణ చేశారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలిచ్చిన అమరవీరుల త్యాగాలను స్మరించుకునేలా ఈ పాటను చిత్రీకరించారు. ఈ పాటకు కాన్సెప్ట్, రచన, గానం, దర్శకత్వం నేర్నాల కిషోర్ వహించారు .ఈ పాటలో 200 మందికి పైగా కళాకారులు నటించారు.ఈ పాట చిత్రీకరణ కరీంనగర్ జిల్లాలోని ప్రసిద్ధ కొత్తగట్టు, మొలంగూర్ గుట్టలపై చేశారు. తెలంగాణ స్వరాష్ట్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరుల ఆశయాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ పాట ప్రత్యేక పాత్రలో ప్రజా యుద్ధనౌక గద్దర్ వేషధారణలో ఏ.డీ.ఎం.ఎస్ శివాజీ ఆకట్టుకున్నారు. ఈ పాటను తెలంగాణ అమరుల కుటుంబాలకు అంకితం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పాటను ప్రతీ ఒక్కరూ ఆదరించాలని నేర్నాల కిషోర్ కోరారు. ఈ పాటను తెలంగాణ అమరుల కుటుంబాల చేతుల మీదుగా రిలీజ్ చేయించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా MLC మహేష్‌కుమార్ గౌడ్, ప్రొఫెసర్లు హరగోపాల్, కోదండరాం, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, హైకోర్టు అడ్వకేట్ గోపాల్ శర్మ, సినీ దర్శకులు ఎన్ శంకర్, హీరో సంజోష్, ప్రజా నాట్య మండలి విమలక్క, విమల గద్దర్ (వెన్నెల) పాల్గొన్నారు. ఈ పాటకు కోరియోగ్రఫీ, డి.ఓ.పి శాంతిరాజ్ చేశారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.